


# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 27 నవంబరు 2025 పేజీలు 8


- తొలి విడత డిసెంబర్ 11న, 14న రెండో విడత, 17న మూడో విడత ఎన్నికలు
- నేటి నుంచి 29వరకు మొదటి విడత నామినేషన్ల స్వీకరణ
- 87గ్రామ పంచాయితీలు, 780వార్డుల్లో ఎన్నికలు
- పోలింగ్ రోజే ఓట్ల లెక్కింపు, ఫలితాలు
- గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి

# పల్లెపోరు షురూ...

**సూర్య, వనపర్తి ప్రతినిధి:** పల్లె పోరు మొదలైంది. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. ఇటీవలనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించి నూతనోత్తేజంతో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఈ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి.లోకల్ బాడీ ఎన్నికల కోసం ఎప్పటినుంచో అధికార పార్టీ రాజకీయ వ్యూహాలు, ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఉన్నది. గతంలో ఒకసారి లోకల్ బాడీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడం న్యాయస్థానాల తీర్పుతో వాయిదా పడిన స్థానిక ఎన్నికలు హడావుడి తిరిగి మొదలైంది. మూడు విడతలుగా జరుగనున్న ఈ ఎన్నికల్లో తొలి విడత డిసెంబర్ 11న, 14న రెండో విడత, 17న మూడో విడత ఎన్నికలు జరుగనున్నాయి.అయితే తొలి విడత ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానున్నాయి.ఇక రెండో విడత ఎన్నికల నామినేషన్లు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికల నామినేషన్లు వచ్చేనెల 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. దీనితో అధికార పార్టీ ఆ మేరకు శ్రేణులను సన్నద్ధం చేసింది.

**మూడు విడతల్లోఎన్నికలు..** జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నారు. డిసెంబరు 11,14,17 తేదీల్లో మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో పెద్ద మందడి, ఘనపూర్, గోపాల్ పేట, రేవల్లి,

మిగతా 2లో

నిర్ణీత నాణ్యత ప్రమాణాలు ధాన్యం విక్రయించి

# మద్దతు ధర పొందాలి

- మూసాపేట్, భూత్పూర్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** నిర్ణీత నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మూసాపేట్, భూత్పూర్ మండలంలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. మూసాపేట మండలంలో పోల్కంపల్లి గ్రామంలో భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలలో ఏర్పాటు పి.ఏ.సి.ఎస్. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. మూసాపేట మండలంలో పోల్కంపల్లి గ్రామంలో పి.ఏ.సి.ఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన వరిధాన్యం వెంటనే సంబంధిత రైస్‌మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు తేమశాతం చెక్‌చేయాలనీ, ప్రతిరోజూ సంబంధిత అధికారులు పర్యవేక్షించాలన్నారు ఈ సందర్భంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే లోడ్ చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఏ రైతు మిల్లులకు

మిగతా 2లో

# ముంపు గ్రామాలకు శాశ్వత పరిష్కారం

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**మక్తల్ సూర్యన్యూస్:** ముంపు గ్రామాల సమస్యలకు పరిష్కరిస్తామని భారీ నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని అనుగొండ గ్రామ శివారులో జూరాల ప్రాజెక్టు సంగంబండ రిజర్వాయర్‌లో ముంపు గ్రామాల భూనిర్వాసితులతో రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాతో ఎంతో అనుబంధం ఉందన్నారు. గతంలో సంగంబండ ప్రాజెక్టలో బండ తొలగింపు కోసం వచ్చానని గుర్తు చేశారు. హెలికాప్టర్‌తో సంగంబండ, భూత్పూర్, నేరడగం, అనుగొండ, అంకెన్‌పల్లి, దాదన్‌పల్లి, ముంపు గ్రామాలను ఏరియల్ సర్వే చేయడం జరిగిందన్నారు. తన శాఖ పరిధిలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముంపు గ్రామాలలో ఉన్న దేవాలయాల పునర్నిర్మాణం చేపడతామన్నారు. నర్వ మండలం జంగం రెడ్డి పల్లిలో 57 కోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ కోసం కృషి చేస్తానన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి ప్రతినిత్యం ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో పరితపిస్తారని అన్నారు. మంత్రి శ్రీహరి వత్తిడి వల్లే పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఉన్నప్పటికీ ఇక్కడికి రావాల్సి వచ్చిందన్నారు. ఎన్నికల అనంతరం ఈ ప్రాంత సమస్యలను పరిశీలిస్తామని ఉత్తమ్ తెలిపా రు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జి.లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, మాజీ సర్పంచి గడ్డం రమేష్ నిర్వాసిత బాధితులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లుపూర్తి

**- తొలి విడతలో 151 సర్పంచులు, 1326 వార్డు మెంబర్ల స్థానాలకు ఎన్నికలు**

**- మోడల్ ప్రవర్తనా నియమావళి అమలుపై కఠిన చర్యలు సూచన**



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతులు పూర్తి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (%ూజుజ%) ఐ. రాణి కుముదిని ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, అదనపు కలెక్టర్ దేవ సహాయం డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు,ఇతర ఎన్నికలనోడల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. ఈసందర్భంగా మొదటి విడతలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మొదటి విడతలో జరిగే ఎన్నికల నిర్వహణ గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆమె కలెక్టర్లును ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ పరిస్థితుల పర్యవేక్షణ వంటి అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ నెల 27వ తేదీ నుండి తొలి విడుదల జరిగే ఎన్నికల నామినేషన్ ప్రక్రియను సజావుగా సాగేందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్లకు ఎస్పీలకు పలుసూచనలు సలహాలు అందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లోపాల్గొన్నా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోని 20 మండలాల్లో 460 జీపీలు, 4,102 వార్డు వున్నాయని. డిసెంబర్ 11వ తేదీన నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడతలో కల్వకుర్తి, ఊర్కొండ, వెల్దండ, వంగూరు, తాడూరు, తెలకపల్లి 6 మండలాల్లోని 151 గ్రామపంచాయతీలు, 1326 వార్డులు, డిసెంబర్ 14వ తేదీన నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడతలో బిజినపల్లి, నాగర్ కర్నూల్, తిమ్మాజిపేట, కొల్లాపూర్, పెంట్లవెల్లి, కోడేరు, పెద్ద కొత్తపల్లి 7 మండలాల్లోని 151 గ్రామపంచాయతీలు, 1412 వార్డులు, అదేవిధంగా డిసెంబర్ 17వ తేదీన నిర్వహించే

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
27 నవంబరు 2025

# పల్లె పోరు షురూ..!

(మొదటిపేజీ తరువాయి)

ఏదుల మండలాలకు సంబంధించిన 87 గ్రామ పంచాయితీలు, 780వార్డులకు గాను..30 క్లస్టర్లలో రిటర్నింగ్ అధికారి కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. నవంబర్ 27 నుంచి 29 వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ల స్వీకరణ, నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన, తిరస్కరణకు గురైన వారు డిసెంబర్ 1న ఆర్డీఓ కార్యాలయంలో అప్పీల్ చేసేందుకు అవకాశం ఉంటుంది. అభ్యర్థి ఉపసంహారణ డిసెంబర్ 3న మధ్యాహ్నం 3గంటల లోపు ఉంటుంది. డిసెంబర్ 11న ఉదయం 7నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు మొదటి విడత ఎన్నికలు నిర్వహించనున్నారు. అదేరోజు ఓట్లలెక్కింపు చేపట్టిఎన్నికల ఫలితాలు ప్రకటించానున్నారు. నోటిఫికేషన్ విడుదలతో ఎన్నికల కోడ్ సైతం అమలులోకి వచ్చింది.

**పల్లెల్లో రాజకీయవేడి:** కాంగ్రెస్‌ప్రభుత్వంలో మొదటిసారి జరుగుతున్న ఎన్నికలు కావడంతో అధికారపార్టీ నేతలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. రిజర్వేషన్లు అనుకూలించని వారిలో నైరాశ్యం నెలకొనగా.. రిజర్వేషన్లు అనుకూలించిన చోట ఆశావహులు ఇప్పటి నుంచే ప్రజల్లో తిరుగుతూ మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.మరోవైపు టికెట్‌కోసం పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నాలను ముమ్మరం చేశారు.పార్టీల నాయకులు కూడా ఎవరెవరిని ఎక్కడ పోటీలో పెడితే ప్రయోజనం ఉంటుందన్న కోణంలో వ్యూహ రచనచేస్తున్నారు.

# మద్దతు ధర పొందాలి

(మొదటిపేజీ తరువాయి)

వెళ్ళవలసిన అవసరం లేదు అని రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు టాబ్ ఎంట్రీలు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ఆటోమేటిక్ ప్యాడిక్లీనర్‌లను వినియోగించు కొంటున్నారా అని అడిగింది? ఆటోమేటిక్ ప్యాడిక్లీనర్ కొద్దిగా మోటర్ రిపేరింగ్ ఉంది అని చెప్పడంతో ఆటోమెటిక్ ప్యాడి క్లీనర్‌ని పరిశీలించింది సంబంధిత అధికారులకు ఆదేశించి వెంటనే ప్యాడిక్లీనర్ రిపేరింగ్ చేపిస్తామని చెప్పారు. భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతూ కొనుగోలులో తలెత్తిన సమస్యలు తెలుసుకున్నారు. నిర్ణీత తేమ శాతం, తాలు, మట్టి లేకుండా నాణ్యతా ప్రమాణాలు ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కలెక్టర్ రైతులకు తెలిపారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లుపూర్తి

(మొదటిపేజీ తరువాయి)

గ్రామ పంచాయతీ ఎన్నికల మూడో విడతలో అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూర్, లింగాల, పదరా, ఉప్పునుంతల, చారకొండ 7 మండలాల్లోని 158 గ్రామపంచాయతీలు, 1364 వార్డులకు రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులను అందించి ఎన్నికల ప్రక్రియ నిర్వహణ ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొదటి విడతలో 151 సర్పంచుల స్థానాలకు, 1326 వార్డు మెంబర్ల, స్థానాలకు జరిగే ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఎన్నికల నిర్వహణలో బాధ్యతలు నిర్వహించే రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతుల ద్వారా స్పష్టమైన ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా అవగాహన కల్పించడం జరిగిందని, ప్రతి మండల కేంద్రంలో నిర్వహించే ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన ప్రక్రియను తాను అధికారులు సందర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నేడు ఎన్నికల అధికారులకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు ఎస్‌ఎస్‌టి, విఎస్‌టి టీములతోపాటు వీడియో చిత్రీకరణ ఏర్పాట్లు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తొలి విడత ఎన్నికలకు 46 క్లస్టర్లలో రేపు గురువారం నామినేషన్ల ప్రక్రియ స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల జాబితా వివరాలతో పాటు, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వెబ్ సైట్లులో అప్లోడ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో దుర్గంధం

**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని తాళ్ళ వాగులో (మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి)వెళ్లే ప్రధాన రహదారి పక్కనే భరించరాని దుర్గంధం వెదజల్లుతుంది. బుధవారం తాళ్ల వాగులో మృతి చెందిన మేక కళేబరాన్ని అక్కడ వదిలేయడంతో దారి వెంబడి ప్రయాణించే వారంతా, ఈదుర్గంధం భరించలేక నానాఅవస్థలుపడ్డారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరారు.



# ఆర్ఎన్ఆర్ క్వింటాకు రూ.2,909

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు బుధవారం వరి ఆర్ఎన్ఆర్ సన్నరకం ధాన్యం 6,699 బస్తాలు రావడం జరిగింది. క్వింటాకుగరిష్టంగా రూ. 2,909ధర పలికినట్లు, క్వింటాకు కనిష్టంగా రూ. 1,889ధర లభించినట్లు,మధ్య రకానికి క్వింటాకు రూ. 2,690ధర పలికినట్లు,మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

# 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

## - వీడియో సమావేశంలో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని



**గద్వాల్ సూర్యన్యూస్:** 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి అదనపు డిజిపి మహేష్ భగవత్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు -కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. రిజర్వేషన్లు, విడతల వివరాలు పోలింగ్ కేంద్రాలు, జియో లోకేషన్, టిఈపోల్ పోర్టల్‌లో నమోదు చేయాలని, పోర్టల్ లో గ్రీవెన్స్ ఫ్లాట్ ఫామ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. దరఖాస్తులు, ఫిర్యాదుల పరిష్కారానికి నోడల్ అధికారిని నియమించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ద్వారా తెలుపబడిన ఫిర్యాదులను 3 రోజులలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఉల్లంఘనకు గురైనట్లయితే ఫిర్యాదులను స్వీకరించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లను కౌంటింగ్ కు 3 రోజుల ముందుగా సిద్ధం చేయాలని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అదనపు డిజిపిమాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్యాలెట్ బాక్సులు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నగదు సీజ్ చేసే సమయంలో అన్ని వివరాలు క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత సీజ్ చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో 2వ సాధారణ పంచాయితీ ఎన్నికలను మూడు విడతలలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, మీడియా సెల్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరవేయాలి

## - బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో బాసు హనుమంతు నాయుడు



**గద్వాల్ సూర్య న్యూస్ :** బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఈ నెల 29వ తేదీన జరిగే దీక్షా దివస్ కార్యక్రమంపై మరియు స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్వహించిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులతో కలిసి, బాసు హనుమంతు నాయుడు గారు హాజరయ్యారు. దీక్ష దివస్ రోజు నిర్వహించే కార్యక్రమాల గురించి మరియు స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ ముఖ్యనాయకులతో కలసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే రోజు నవంబర్ 29వ తేదీ అన్నారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న నినాదమే ఉద్యమానికి ఊపిరైందన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షతోనే కేంద్రం మెడలు వంచిందన్నారు. ఆ దీక్షతోటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.అందుకే ఆరోజు ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అన్నారు. దీక్ష దివస్ కార్యక్రమానికి గద్వాల నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగర వెయ్యాలని సూచించారు. గత 10 ఏళ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాలను మరియు 2 సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ( గ్రామ పంచాయతీ )ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ/ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం పై జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్,అదనపు రెవిన్యూ కలెక్టర్ శ్రీనుతో కలిసి తహసీల్దార్లు, ఎస్ ఎస్ టీ, ఎస్‌ఎఫ్‌టీ బృంద అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లు నిర్వహణకు సంబంధించిన అంశాలపై తహసీల్దార్లు పూర్తి అవగాహన కలిగివుండాలని అన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏచిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాలలో అన్నిబృందాలు సమన్వయం చేసుకోవాలని ఎస్‌ఎస్‌టీ, ఎఫ్‌ఎస్‌టీ బృందాలకు సూచించారు. జిల్లాలోని చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బంధీగా జరిగేలా చూడాలని అన్నారు. తహసీల్దార్లు, ఆయా టీమ్‌లు ప్రతి రోజు రిపోర్ట్ లు నిర్ణీత ఫార్మాట్‌లో సమర్పిచాలని తెలిపారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సభలు, సమావేశాలకు అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. జిల్లాలో మూడు దఫాలుగా పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని, మొదటి విడతలో కొడంగల్ నియోజక వర్గంలోనీ కోస్గి, మద్దూరు,గుండు మల్, కొత్తపల్లి మండలాల్లోని గ్రామ పంచాయతీ లకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఆయా మండలాలకు రెండేసి చొప్పున ఎస్ ఎస్ టీ, ఎఫ్ ఎస్ టీ బృందాలను నియమించడం జరిగిందని, 24 గంటల పాటు ఆయా బృందాలు ఎన్నికల విధుల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళినీ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో మాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్సుల మేనేజ్మెంట్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్మెంట్, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్‌లైన్ %డ% కంప్లైంట్స్ రెడ్రెస్సల్, వెబ్‌కాస్టింగ్ తదితర విభాగాల వారీగా సంబంధిత నోడల్ అధికారులు, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేందుకు ప్రతి విభాగానికి నోడల్ అధికారులను నియమించామని, ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా ఎన్నికల నిర్వహణ జరగాలినీ, శాంతియుత, స్వేచ్ఛాత్మక మరియు పారదర్శక ఎన్నికలకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పష్టం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అందరూ పాటించాల్సిన నిబంధనలను గుర్తుచేశారు. అధికారుల తీరుపై ఎలాంటి విరోధాలు వచ్చినా, కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఆయా గ్రామాల ప్రజలు ఎన్నికల నియమావళిని పాటించి, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ డి సి రాజేందర్ గౌడ్, డీపీ ఓ. సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలలో రజకులకు అవకాశం ఇవ్వండి

## - రజక సంఘం అధ్యక్షుడు చిట్టి రాజుల మల్లేష్



**రేవల్లి సూర్యన్యూస్:** స్థానికఎన్నికలలో భాగంగా ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికలసమయం వచ్చింది. అందులో భాగంగా మండలంలోని నాగపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బీసీ మహిళ రెజర్వేషన్ రావడం జరిగింది. అందులో భాగంగా బుధవారం నాగపూర్ గ్రామ రజక సంఘ అధ్యక్షుడు చిట్టి రాజుల మల్లేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. అయన మాట్లాడుతు ఈసారి నాగపూర్ గ్రామంలో బీసీ మహిళా కు సర్పంచ్ అవకాశం వచ్చింది. కావున ఈసారి గ్రామస్తులు అందరూ సహకరించి రజక సామజిక వర్గం మహిళా కు కేటాయించి సర్పంచ్ గా గెలిపించాలని కొరరు. ఎందుకంటే గతంలో నాగపూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికలో ఓసీ, ఎస్సీ సామాజిక వర్గానికి రెజర్వేషన్ అయినాపుడు, అలాగే బీసీ రెసర్వేషన్ వచ్చి నప్పుడు, ఇతర కులాల వారికీ రజకులందరు సహకారించారు.గ్రామంలో ఉన్న ప్రతి ఒక కులనికి అవకాశం వచ్చినపుడు. మేము మీకు సహకరించామన్నారు. చిట్టిరాజుల శేఖర్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న బీసీ లలో మేము( రజకులం) కూడా పెద్ద సంఖ్యలో జనాభా ఉన్నాము, కావున ఈసారి మాకు అంటే రజకులకు సహకరించాలని కోరుతున్నాను. ఇప్పుడు రజకులకు మీరు సహకరిస్తే. గ్రామంలో మాకు కూడా న్యాయం జరిగినట్టు ఉంటుందన్నారు.

సూర్య
www.suryaa.com



## మనువాదుల నుండి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి - కేవిపిఎస్




**పాలమూరు సూర్య న్యూస్:** మనువాదుల నుండి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కేవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు మల్లెల మాణిక్యం రాజు, ఎం. కురుమయ్య అన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవ సభ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రం లోని ఎస్సీ బాలుర కళాశాల వసతి గ్రూహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మనుధర్మ శాస్త్రం మనుషుల మధ్య అసమనాతలు సృష్టించిందని, మహిళలు ద్వితీయ శ్రేణి, భారత రాజ్యాంగం మాత్రం చట్టం ముందు అందరు సమానులేనని, కులమత ప్రాంతా లింగ బేధం లేకుండా మనుషులందరూ సమానమేనని చాటి చెప్పిందన్నారు. దేశాన్ని ఏలుతున్న మనువాద పాలకుల విధానాలు ప్రజలకు శాపంగా మారాయని, రాజ్యాంగంలో కల్పించిన వ్యక్తి గౌరవం, ఆత్మగౌరవం, స్వేచ్ఛ, జీవించే హక్కులకు భంగం కలిగిస్తున్నారని విమర్శించారు. దళితుల పైఅంట రానితనం, దాడులు, దౌర్జన్యాలు, సాంఘీక బహిష్కరణలు, హత్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు రక్షణగా ఉన్న రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు భారత రాజ్యాంగం పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థుల రవి, చక్రపాణి, బాలకృష్ణ, ఉదయ్, రాజు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ప్రియదర్శిని జూరాల భూ నిర్వాసితులతో ముఖాముఖి అయిన రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రియదర్శిని జూరాల, సంగం బండ, భూత్పూర్ రిజర్వాయర్ల భూ నిర్వాసితులతో తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర క్రీడ పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలు ముఖాముఖి అయ్యారు. బుధవారం మక్తల్ బుధవారం మక్తల్ మండలంలోని అనుగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ భూమి నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. రైతులు తాము పడుతున్న ఇబ్బందులను మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకురాగా ఈ విషయాలను ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించారు. రైతులు అధైర్య పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన ఉంటుందని వారికి భరోసానిచ్చారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో వచ్చిన మంత్రులు సంగం బండ, భూత్పూర్ రిజర్వాయర్లను అలాగే జూరాల బ్యాక్ వాటర్‌ని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, నియోజకవర్గం నాయకులు తులసి రాజు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌ల నోటిఫికేషన్లు ఉపసంహరించాలి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** కేంద్ర కార్మిక సంఘాలు మరియు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు బుధవారం ఊట్కూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ఆశా కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈనెల 21న కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌ల అమలుకు నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కొత్త కోడ్‌లతో కార్మికులపై పని భారం పెరగడమే కాకుండా, ఉద్యోగ భద్రత తగ్గిపోయి, కనీస వేతనాలు అమలులో ఉండక, యాజమాన్యాలపై పూర్తిగా ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుందని నిరసనకారులు పేర్కొన్నారు. కాబట్టి ఈ లేబర్ కోడ్‌లను రద్దు చేస్తూ జారీ చేసిన నోటిఫికేషన్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు, పులుమామిడి పీహెచ్‌సీ అధ్యక్షురాలు పద్మమ్మ, కార్యదర్శి సాబేరా బేగం, ఆశా వర్కర్లు జైనబి, షైజాది, మంజులత, హాజ్ బి, సీనమ్మ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

- 23 గ్రామ పంచాయతీలు-206 వార్డులు
- మండలలో మహిళా ఓటర్లు అధికం
- మహిళలు15,965, పురుషులు15,554, ఇతరులు01, మొత్తం 31,520
- లింగాల మండలంలో మూడవ విడతలో డిసెంబర్ 17న ఎన్నికలు

**లింగాల, సూర్యన్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఎన్నికల నగార మోగిస్తూ గ్రామపంచాయతీలకు షెడ్యూల్ ప్రకటించడంతో గ్రామాలలో ఎన్నికల కోలాహలం నెలకొంది. మండలంలో 31,520 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళలు 15,965, పురుషులు 15,554, ఇతరులు ఒక్కరు ఉన్నారు. కాగా మహిళా ఓటర్లే అధికంగా 411 మంది ఉన్నారు. అయితే ఎన్నికల షెడ్యూల్లో భాగంగా మూడవ విడతలో డిసెంబర్ 17న లింగాల మండలంలో గ్రామాలలో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియలో భాగంగా మండలం లోని 23 గ్రామ పంచాయతీ సర్పంచులు, 206 వార్డు సభ్యులకు రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. యస్సి జనరల్ కేటగిరిలో (2 జిపిలు) కోమటి కుంట, బాకారం కేటాయించారు. ఎస్సీ మహిళ (1జిపి) మగ్దం పూర్ ఖరారు చేశారు. అదేవిదంగా యస్టీ జనరల్ కేటగిరిలో (5 జిపి లు) సూరాపూర్, జీలుగుపల్లి, ధారారం, మల్లెం చెర్వు తండా, శ్రీరంగాపూర్ గ్రామపంచాయతీలు ఉన్నాయి. అదేవిదంగా యస్టీమహిళలలకు (5 జిపిలు) చెన్నంపల్లి, కొత్త చెర్వు తాండ, అవుసలికుంట, అప్పాయిపల్లి, అప్పాపూర్ పెంట గ్రామపంచాయతీలను ఖరారు చేశారు.అన్ రిజర్ కేటగిలో జనరల్ (5జిపిలు ) పద్మన్న పల్లి, దత్తారం, కొత్త కుంటపల్లి, రాంపూర్, రాయవరం గ్రామపంచాయతీలను ప్రకటి ప్రకటించారు.అన్ రిజర్వ్ కేటగిరి మహిళ విభాగంలో(4జిపిలు) అంబటి పల్లి, లింగాల, శాయిన్‌పేట, వల్లభపూర్ గ్రామపంచాయతీలకు రిజర్వ్‌చేస్తూ కేటాయిం చారు. కాగాబిసి జనరల్ ఏకైక స్థానంగా క్యాంప్ రాయవరం నిలిచింది. జీపీ ఎన్నికల రిజర్వేషన్ ప్రకటించడంతో గ్రామాలలో ఎన్నికల కొలహలం నెలకొనగా రిజర్వేషన్ పై చర్చలు ఉపందుకుంది. పదవులపై గంపెడంత ఆశలు పెట్టుకున్న నాయకులు ఆయా గ్రామాల రిజర్వేషన్ తాము అనుకున్న విధంగా రాకపోవడంతో కంగుతిన్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆయా గ్రామాలలో అభ్యర్థులెవ్వరనేది అప్పుడే చర్చలు కొనసాగుతూ పల్లెల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. పార్టీలకు అతీతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ తమ అనుకూలమైన వ్యక్తులను ఎన్నికల బరిలో నిలపడానికి ప్రధాన పార్టీల నాయకులు పావులు కదుపుతూ అభ్యర్థుల వేటలో నిమగ్నం కావడం కోసమేరుపు.

# అయిజ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మోటివేషనల్ తరగతులు

- సరైన ప్రణాళికతో ఉన్నత శిఖరాలు చేరుకోవాలి : వక్తలు
- ఇంటర్ స్టేట్ ర్యాంకర్లకు సన్మానం




**ఐజ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సోమ వారం నాడు "మోటివేషనల్ క్లాస్‌తో పాటు సామాజిక బాధ్యత" అనే అంశంపై ప్రత్యేక సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ జిల్లా వైస్ ఛైర్మన్ మొహమ్మద్ తాహెర్ మరియు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ %డ% ట్రైనర్ కె. రవీంద్ర ధీర ముఖ్య వక్తలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఒక సరైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని, "మీ లక్ష్యం ఆకాశమంత ఎత్తైనప్పుడు మీ ప్రయత్నం అంతకుమించి ఉండాలి" అనే సూత్రాన్ని అనుసరించి ప్రణాళికాబద్ధంగా చదవాలని కోరారు. కృషి ద్వారా ఉన్నత లక్ష్యాలను అధిరోహించవచ్చని, తద్వారా తాము పుట్టిన గడ్డకు, చుట్టూ ఉన్న సమాజానికి విలువైన సేవలు అందించే సామాజిక బాధ్యతను కూడా నెరవేర్చాలని ఉద్బోధించారు. వారి స్ఫూర్తిదాయ కమైన ప్రసంగాలు విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని నింపాయి. ర్యాంకర్లకు అభినందనలు ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్టేట్ ర్యాంకులను సాధించిన విద్యార్థులు శిరీష మరియు మునిస్వామిలను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ సెషన్‌లో రిటైర్డ్ హెడ్మాస్టర్ జగపతి రెడ్డి, డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ నరేష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, అధ్యాపకులు రెహమత్ తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పియులో భారత రాజ్యాంగం సర్వోన్నతం



**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** బుధవారము పాలమూరు విశ్వవిద్యాలయం అకాడమిక్ ఆడిటోరియంలో న్యాయకళాశాల పాలమూరు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో భారతరాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్. శ్రీనివాస్ ,ప్రధాన వక్తగా మాజీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ పూర్వ అధ్యక్షులు జస్టిస్ వంగాల ఈశ్వరయ్య ,హాజరై జ్యోతి ప్రజ్వలనచేసి ప్రసంగించినారు. ముఖ్యఅతిథి పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జిఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ ,భారత రాజ్యాంగం పీఠికతో మొదలవుతుందని పీటిక భారత ప్రజలమైన మేము అనే అంశంతో మొదలవుతుందని ఈ దేశాధికారానికి మొత్తం మూలం ప్రజలేనని ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాత్రుత్వం కనిపించిందని పేర్కొన్నారు .అలాగే సార్వభౌమాధికారం సామ్యవాదం లౌకికవాదం ప్రజాస్వామ్యం గణతంత్రలతో కూడినటువంటి దేశాన్నిభారత రాజ్యాంగం రూపొందిం చినది వారు పేర్కొన్నారు. ప్రధాన వక్త జస్టిస్ వంగాల ఈశ్వరయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైనదని ఈ రాజ్యాంగానికి తిరుగు లేదని రాజ్యాంగంలో పేర్కొన్న అంశాలు ప్రతి పౌరులు తూచా తప్పకుండా పాటించాలని రాజ్యాంగంలో ఉన్న 14వ ఆర్టికల్ ప్రకారం చట్టం ముందు ప్రజలందరూ సమానులేనని , స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాల పునాదులపై భారత రాజ్యాంగం ఏర్పడిందని దేశ పౌరులందరికీ అన్ని అంశాల్లో సమాన అవకాశాలు కల్పిస్తూ ఈ దేశ ప్రజలకు ప్రాథమిక హక్కులను కల్పించి వాటితో పాటు వారు చేయాల్సిన విధులను కూడా కల్పించిందని పేర్కొన్నారు .ఈ దేశంలో ఉన్న బలహీన వర్గాల వారీ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించిందని పేర్కొన్నారు. దేశ శాసన కార్య నిర్వహణ న్యాయవ్యవస్థల పై పూర్తి అధికారం రాజ్యాంగం కలిగి ఉందని, అయితే ప్రస్తుతం సమాఖ్య వ్యవస్థ సరి అయిన రీతిలో పనిచేయకపోవడం విచారకరమన్నారు. నిజమైన సార్వభౌమాధికారము ప్రజలకే చెందుతుందని అందువల్ల ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగపర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు శాస్త్రీయ అవగాహ నను పెంపొందించుకొని ఈ దేశ అభివృద్ధి పట్ల తమ కర్తవ్యాలు నిర్వహించాలని ప్రస్తుతం భారతదేశ గురువుగా వెలు గుంజుతుందని, స్థానిక ప్రభుత్వాలు పటిష్టంగా ఉండి సరి అయిన రీతిలో పనిచేసినప్పుడే దేశం సర్వోన్నతంగా వెలుగు పొందుతుందని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. మాళవి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నూర్జహాన్, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ నాగం కుమారస్వామి, న్యాయ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. భూమయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రవికుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ బషీర్ అహ్మద్, డాక్టర్ బి పర్వతాలు, డాక్టర్ నాగసుధ డాక్టర్ జావేద్ మహమ్మద్ ఖాన్, డాక్టర్. రామ్మోహన్, డాక్టర్ సోమేశ్, డాక్టర్ రవీందర్ గౌడ్, బోధన, బోధ నేతర ఉద్యోగస్తులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
27 నవంబరు 2025

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి సందర్భంగా ముత్తు గురుస్వామి ఆధ్వర్యములో గణపతి దేవాలయం నుండి అయ్యప్పలు, మహిళలు పెద్ద ఎత్తున పాలకావడిలతో ప్రదర్శనగా నైవేద్యం సమర్పించారు. ఇట్టి ప్రదర్శనను గురుస్వామి వాకిటి శ్రీధర్ ప్రారంభించారు.నరేందర్ గురుస్వామి, గురుస్వామి కృష్ణసాగర్‌ల ఆధ్వర్యలో భక్తులు పాలకావడిలతో భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించి స్వామి షష్ఠి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆవుల రమేష్, ప్రేమ్నాథరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతయ్య కొత్ర బాలకృష్ణ, రాజేష్, చందు, గట్టు శశి, రామకృష్ణ, మధు గౌడ్, కేవీఆర్ ప్రకాష్, కళ్యాణ్, నిరంజన్, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ట





**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది బుదవారం ఉదయం నుంచే అమ్మవారి విగ్రహం ధ్వజ స్థంభం మరియు నాబిసిల ప్రతిమలకు ప్రత్యేక పూజలు జరిపి అనతరం యంత్ర ప్రతిష్ఠ హెూమాది కార్యక్రమాల అనంతరం విగ్రహ ప్రతిష్ట ధ్వజ స్తంభ ప్రతిష్ఠ చేశారు ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహం ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కు సహకరించిన దాతలకు ఆలయ నిర్వహకులు శాలువా కప్పి సన్మానించి వారిని గౌరవించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్షను స్వీకరించిన భక్తులు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** చాకల్‌వానిపల్లి గ్రామ సన్నిధానానికి చెందిన అయ్యప్ప భక్తులు జిల్లా కేంద్రంలోని శబరి పీఠం సన్నిధానంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లాఅధ్యక్షుడు డాక్టర్‌కాకర్ల భీమయ్య గురుస్వామి మరియు అప్పి గురుస్వామి,బాబు గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం దీక్షను స్వీకరించారు.ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష తీసుకున్న ప్రతి ఒక్కరు కఠిన నియమ నిష్టలతో,41 రోజు పూర్తి చేసుకున్నాకే ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వామి దర్శనార్ధం శబరిమలకు బయలు దేరాలని సూచించారు.శీతల స్నానం, భూశయణం, ఏక భుక్తంతో ఆ హరిహర సుతుడు అయ్యప్ప స్వామిని దర్శించుకొన్న మీజన్మధన్యం అవుతుంది అనికొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వామి, వెంకటేష్ గురుస్వామి సన్నిధానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణ రక్షణపై అవగాహన ఎంతో అవసరం : డాక్టర్ జె, వివేకానంద



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** రోజు రోజుకు మారుతున్న ప్రస్తుత కాలంలో ప్రాణ రక్షణపై అవగాహన ఎంతో అవసరమని డాక్టర్ జె, వివేకానంద తెలిపారు. లెట్స్ సేవ్ లీవ్స్ టుగెదర్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని సివి రామన్ హైస్కూల్ లో ప్రాణాలను కాపాడే బేసిక్ లైఫ్ సపోర్ట్ పై డాక్టర్ జె, వివేకనంద విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి సిపిఆర్ పద్ధతులు. డిఆర్‌బిఏ, బి, సి, స్టెప్స్, హృదయ ఆపత్కర పరిస్థితులను గుర్తించడం వంటి అంశాలను డెమో ద్వారా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులచే కొన్ని ప్రాక్టికల్ గా చేయించారు, సమాజానికి ఉపయోగపడే విధంగా నైపుణ్యాలను నేర్చుకుని ఎదగాలని విద్యార్థులకు సూచించారు, అనంతరం పర్యావరణ పరిరక్షణకై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# పోల్ రాష్ట్ర ఎన్నికల యాప్‌లో జిల్లా ఎన్నికల సమగ్ర సమాచారం

- జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల కంట్రోలర్ ఏర్పాటు 08540 230230
- జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లాలో సర్పంచ్, వార్డు మెంబర్లు ఎన్నికల సంబంధించిన మంగళవారం రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తెలిపారు. 20 మండలాల్లోని 460 గ్రామపంచాయతీలు, గ్రామాల్లోని 4102 వార్డులకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిందని, ఈ మేరకు గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరాలను వెల్లడించారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు పైన అదనపు కలెక్టర్ దేవ సహాయం జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు లతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలోని కల్వకుర్తి, ఊర్కోండ, వెల్దండ, వంగూరు, తాడూరు తెలకపల్లి ఆరు మండలాల్లో 151 గ్రామపంచాయతీల్లో సర్పంచ్, 1326 వార్డు మెంబర్లకు డిసెంబర్ 11న తొలి విడత ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగనుందని, అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్, ఆ తర్వాత ఫలితాల ప్రకటన ఉంటుంది. ఒక దశకు మరో దశకు మధ్య రెండు రోజుల తేడా ఉంటుందని, మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. నిన్నటి సాయంత్రం నుంచే జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. ఈ నెల 27వ తేదీ రేపు గురువారం నుంచి మ్నెదటి దశ ఎన్నికలకు నామినేషన్లు ప్రారంభం కానున్నాయని అందుకు కావలసిన అన్ని రకాల ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసిందని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. అలాగే 30వ తేదీన రెండో దశ, డిసెంబర్ 3న మూడో దశ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. మూడు విడుతల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. ఎన్నికల కౌంటింగ్‌ఫేజ్‌ల వారీగా పోలిగ్‌రోజే ఉంటుందన్నారు. నాగర్‌కర్నూలు జిల్లాలో 6,47,342 మంది గ్రామీణ ఓటర్లు ఉన్నారని, అందులో 324315 మహిళా ఓటర్లు, 323016 మంది ఓటర్లు, ఇతరులు 11 మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని ఓటర్లంతా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లాలో ఎన్నికల నియమాలని తూచా తప్పకుండా మోడల్ కండక్టను కఠినంగా అమలుపరచనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మూడు చెక్పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని కల్వకుర్తి, అమ్రాబాద్, బిజినపల్లి మండలాల పరిధిలో చెక్పోస్టులు ఏర్పాటు చేయనున్న ట్లు కలెక్టర్ తెలిపారు. రేపటి నుంచి జిల్లాలో ఎన్నికల బృందాలు పర్యవేక్షణ కొనసాగించనున్నారని, 50 వేల కంటే ఎక్కువగా నగదును రవాణా చేసే వ్యక్తులు పూర్తి ఆధారాలతో వెళ్లాలని, జిల్లాలో రైతులు ధాన్యం అమ్మకాలు కొనసాగుతున్నం దున ముఖ్యంగా రైతులు తమ నగదును తరలించేటప్పుడు పూర్తి ఆధారాలు తమ దగ్గర ఉంచుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఎక్కడైనా ఎన్నికల బృందాలు డబ్బును సీజ్ చేస్తే కలెక్టరేట్లో ప్రతిరోజు ఉదయం 11 గంటలకు ఆధారాలు సమర్పించిన వారికి డబ్బులు తిరిగి అందజేసేలా ఏర్పాటులు చేశామని కలెక్టర్ చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు స్టేజివన్ రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ప్రక్రియను స్వీకరిస్తారని, స్టేజిటు రిటర్నింగ్ అధికారులు ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారని అందుకు కావలసిన శిక్షణ తరగతులను ఇదివరకే అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నాగర్‌కర్నూలు జిల్లా ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని టి పోల్ రాష్ట్ర ఎన్నికల యాప్‌లో పొందుపరచడం జరిగిందని ఎవరైనా చూసుకునే వెసులుబాటు ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా జరిగేలా పాత్రికేయులు తమ మాధ్యమాల ద్వారా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి జిల్లా యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ మీడియాకు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో మక్తల్ విద్యార్థుల ప్రతిభ



**మక్తల్ సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా టెన్నికాయిట్ రింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 19 నుండి 20 వరకు హనుమకొండ ఐడిఎల్ పాఠశాలలో జరిగిన తొమ్మిదవ రాష్ట్రస్థాయి జూనియర్ టెన్నికాయి ట్ పోటీలలో మక్తల్ పట్టణంలోని లిటిల్ ఏంజిల్స్ పాఠశాల విద్యార్థులు అజయ్, గురుచరణ్, కార్తీక్ పాల్గొని క్రీడా ప్రతిభను చాటి మెడల్, ప్రశంసా పత్రం పొందినట్లు పాఠశాల కరస్పాండెన్స్ కే. జగదీష్, ప్రిన్సిపల్ మహబూబ్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, ఆధ్వర్యంలో పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో అజయ్ ఆరవస్థానం, గురు చరణ్ ఏడవ స్తానం, కార్తీక్ తొమ్మిదవ స్థానం పొందినారు. వీరికి ఈనెల 26న రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం పాఠశాలలో మెడల్, సర్టిఫికెట్స్ అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. రాష్ట్రస్థాయి వివిధ క్రీడలలో లిటిల్ ఏంజెల్స్ విద్యార్థులు పాల్గొనుటకు క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇస్తున్న పిఈటి దామోదర్ ను పాఠశాల కరస్పాండెంట్ కే. జగదీష్, ప్రిన్సిపల్ మహబూబ్ అలీ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో క్రీడా ప్రతిభను చాటి ప్రశంస పత్రమును, పొందిన విద్యార్థులను అందుకు కృషి చేసిన పిఈటి దామోదర్‌ను ఈనెల26న పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, పాఠశాల కరస్పాండెంట్ జగదీష్ ,ప్రిన్సిపాల్ మహబూబ్ అలీ, సతీష్ ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన అయ్యప్ప నామస్మరణ

- కలశాలతో ఊరేగింపుగా వెళ్లిన అయ్యప్ప స్వాములు





**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శుభ్రహ్మణ్య షష్టి పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మహా పడిపూజ కావడి సేవ కార్యక్రమం అంగరంగ వైభవంగా మహా ఆర్భాటంగా కొనసాగింది శ్రీశ్రీశ్రీ గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నటువంటి ఈ యొక్క మహా పడి పూజ కార్యక్రమం ఉదయం 4 గంటలకు గణపతి హెూమంతో ప్రారంభించి స్థానిక అంబా భవాని ఆలయంలో స్వామివారికి అభిషేకించే కలశాలను, పాలతో నింపిన కావడులను పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడి నుండి మేళ తాళాలు భాజా భజంత్రీలు కోలాటాలు బతుకమ్మ లతో శోభాయాత్రగా శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప అన్నదాన క్షేత్రానికి చేరుకొని అక్కడ గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారికి పంచామృతాలతో త్రిమూర్తులకు అష్టాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పలు చేసే నృత్యం ఆద్యంతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది కార్యక్రమంలో గోపాలకృష్ణ గురుస్వామి అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు ధూపం నాగరాజు కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షు లు ధూపం నాగరాజు, ప్రధాన కార్యదర్శి పొగాకు అనీల్, కోశాధికారి విశ్వనాథం గంగాధర్, ఉపాధ్య క్షులు లింగేశ్వర్, అర్చకులు జోషి రవికాంత్, జంగం నటరాజ్, అనీల్, గురు స్వాములు ఉమా మహేశ్వర రెడ్డి, కండే నరేష్, నరేంధర్ రెడ్డి, రఘువేంద్ర చారి, మోహన్‌రెడ్డి, కవీంధర్ రెడ్డి, మద్దిగట్ల బాలకృష్ణ, సత్యంసాగర్, వేముల సుధాకర్ రెడ్డి, రాజశేఖర్, భాస్కర్ రెడ్డి, రవి రెడ్డి, లక్ష్మీ నారాయణ యాదవ్, నరేష్ స్వామి, భాస్కర్, రాజశేఖర్, నితిన్ చారి, వేముల సంతోష్ , విశ్వనాథం సాయి భీమ కిషోర్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలసి ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, డీపీఆర్ వో రషీద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీపీఆర్ వో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బడికి దూరమైన బాలుడి ఆశలకు తిరిగి నింపిన సిఆర్‌పి మురళి

**- సిఆర్‌పి మురళిని అభినందించిన జిహెచ్ఎం జియావుద్దీన్**

**- పాఠశాల హెచ్ఎం సహకారం మరువలేనిది సిఆర్పి మురళి**



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామం. చిన్నదైనా చల్లని గాలులతో, నిశ్శబ్దంతో నిండిన ఈ ఊరికి ఈ ఉదయం ఓ ప్రత్యేకత వచ్చింది. గ్రామంలోని ఒక సన్నని వీధి చివర ఉన్న చిన్న ఇంట్లో, 9వ తరగతి చదువుతున్న నాగరాజు మౌనంగా కూర్చొని ఉన్నాడు. ఆరు నెలలుగా బడి జ్ఞాపకాలు దూరమవుతున్నా చదువుపై ఉన్న అతడి కోరిక మాత్రం ఇంకా గుండెల్లో మదిలై ఉంది. ఆరోగ్యం బాగోలేక బడి మానేయాల్సి వచ్చి, రోజులు గడుస్తున్నకొద్దీ తన తోటి పిల్లల నవ్వులు, బడి గంట మోగిన శబ్దం, ఉపాధ్యాయుల పిలుపు ఇవన్నీ అతడికి దూరమవుతూ వచ్చాయి. తండ్రికి కూడా ఆకంగారు కనిపించినా పరిస్థితులు అనుకూలించలేదు. ఈరో జు ఆఇంటి ముందు ముగ్గురు అధికారులు నిలబడ్డారు. కాంప్లెక్స్ జియౌద్దీన్ సర్, సీఆర్‌పీ మురళి, గ్రామ పాఠశాల హెచ్ఎమ్ తేజస్విని. ఒక్కలక్ష్యంతో నాగరాజును తిరిగి విద్యాభ్యాసంలోకి తీసుకురావడం. పాపం చదువు ఆగిపోవద్దు కొడుకా మళ్ళీ మొదలుపెట్టడానికి ఇదే సరైన సమయం అని జియౌద్దీన్ సర్ మృదువుగా చెప్పడం ఏవైనా ఇబ్బందులు ఉంటే మేము ఉన్నాం నీ ఆరోగ్యం కూడా చూసుకుంటాం అని మురళి భరోసా ఇవ్వడం, తేజస్విని టీచర్ నాగరాజు భుజం తట్టి, నీ బెంచ్ ఇంకా ఖాళీగానే ఉంది రేపటి నుంచి రావాలి రా అని చెప్పడం ఈ మాటలకు అతడి కళ్లలో ఆశ చిగురించింది. కొద్ది సేపటి చర్చ తర్వాత నాగరాజు తండ్రి అంగీకరించాడు. అవును సార్ నా బిడ్డ చదవాలి,అని కళ్లలో ఆందోళనతో పాటు ఉపశమనం మెరుస్తూ చెప్పాడు. ఆరు నెలలుగా మూసుకుపోయిన బడిదారి మళ్లీ నాగరాజు కోసం తెరుచుకుంది. మళ్ళీ పుస్తకాలు పట్టే రోజు వచ్చేసింది. మళ్ళీ అతని కలలకు పుంజుకునే అవకాశమొచ్చింది. గ్రామం మొత్తం ఈ సంతోషాన్ని పంచుకుంది. బడి దూరమైన బాలుడి జీవితంలో ఈరోజు నిజంగా వెలుగు కనిపించింది.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**ఊట్కూర్ సూర్యన్యూస్:** స్థానిక ఊట్కూర్ మండలం కేంద్రంలోని సిపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గురునాథ్ ఆధ్వర్యంలో బుధవారం భారత రాజ్యాంగం ఆమోదించిన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గురునాథ్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగమని తెలిపారు. భారత రాజ్యాంగ రచనకు డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. రాజ్యాంగ రూపకల్పనకు రెండు సంవత్సరాలు, 11 నెలలు, 18 రోజులు పట్టిందని, 1949 నవంబర్ 26న దీనిని అధికారికంగా ఆమోదించారని వివరించారు. అలాగే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, భారత ప్రజలకు అనుకూలమైన అంశాలను ఎంపిక చేసి భారత రాజ్యాంగంలో చేర్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, గోపాల్, శిరీష, అనిల్, అటెండర్ వెంకటమ్మతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ప్రజలకు ప్రాణాదాయిని 108 సేవలు : 108 డిస్ట్రిక్ట్ మేనేజర్ మెహబూబ్

**రేవల్లి సూర్య న్యూస్ :** జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలు ప్రజలకు ప్రాణదాయకంగా నిలుస్తున్నాయని రేవల్లి 108 వాహన సిబ్బంది,108 డిస్ట్రిక్ట్ మేనేజర్ మెహబూబ్ పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 13 అంబులెన్స్ వాహనాలు నిరంతరంగా 24 గంటలూ, 365 రోజులు సేవలందిస్తున్నాయి. ప్రతి అంబులెన్స్‌కు ఇద్దరు పైలట్లు, ఇద్దరు ఈఏంటీలు ఉండేలా 52 మంది శిక్షణ పొందిన సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. వీటిలో ఒకటి ప్రత్యేక నియో నాటల్ అంబులెన్సు వాహనం, ఇది పుట్టిన శిశువులు, చిన్నారుల అత్యవసర పరిస్థితుల కోసం ప్రత్యేకంగా కేటాయించబడింది. ఈ వాహనాలు అన్ని మండలాలను పూర్తిగా పని చేసే విధంగా వ్యూహాత్మకంగా అమర్చబడి ఉన్నాయన్నారు. ప్రతి అంబులెన్స్‌లో ప్రాథమిక వైద్య పరికరాలతో పాటు ఆధునిక సామగ్రి కూడా సిద్ధంగా ఉంది. ఆక్సిజన్ సిలిండర్లు, సక్షన్ యంత్రం, బీపీ మానిటర్, గ్లూకోమీటర్, నెబ్యులైజర్, స్ట్రెచర్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ వంటి అత్యవసర పరికరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాయి. గర్భిణీ స్త్రీల కోసం అవసరమైన డెలివరీ కిట్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. వాహనాల్లోని అన్ని పరికరాలను ప్రతిరోజూ తనిఖీ చేసి, ఎప్పుడైనా ఉపయోగించడానికి సిద్ధంగా ఉంచుతున్నమన్నారు. ఇందులో ఈఏంటీలు ప్రాణరక్షణలో నిపుణులు. అత్యవసర పరిస్థితుల్లో వారు వేగంగా స్పందిస్తూ సీపీఆర్, రక్తస్రావం నియంత్రణ, ఆక్సిజన్ థెరపీ, హార్ట్ స్ట్రోక్, రోడ్డు ప్రమాదాలు, గర్భిణీ కేసుల్లో తక్షణ చికిత్స అందిస్తున్నారు. ప్రథమ చికిత్స తర్వాత రోగిని సురక్షితంగా ఆసుపత్రికి తరలించడం వారి ప్రధాన బాధ్యతగా కొనసాగుతోంది. అదనంగా, ప్రతి ఈఏంటీ ప్రాణరక్షణకు అవసరమైన తాజా మార్గదర్శకాలపై నిరంతరం శిక్షణ పొందుతున్నారు. రోగులకు అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే మెడికల్ కిట్స్ ఎప్పటికప్పుడు రీఫిల్ అవుతుంటాయి. ఆక్సిజన్ స్థాయి, పరికరాల పనితీరు వంటి అంశాలను ప్రత్యేక రివ్యూ ద్వారా పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో ప్రధాన సవాలు గ్రామీణ ప్రాంతాల్లో రహదారి పరిస్థితి. రోడ్లు బాగాలేకపోయినా సిబ్బంది కష్టపడి సమయానికి చేరుతున్నారు. వర్షాకాలంలో ఈ సవాలు మరింతగా పెరుగుతున్నా, ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో సిబ్బంది ప్రతికూల పరిస్థితుల్లోనూ ధైర్యంగా సేవలందిస్తున్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి నెలా పాఠశాలలు, కాలేజీలు, గ్రామ పంచాయతీలు, ఆరోగ్య శిబిరాలు వంటి ప్రదేశాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 108 సేవలను సరిగ్గా ఎలా వినియోగించుకోవాలో, ప్రమాద సమయంలో ఏం చేయాలో, సీపీఆర్ వంటి ప్రాథమిక ఫస్ట్ ఎయిడ్ పద్ధతులు ఎలా చేయాలో ప్రజలకు వివరిస్తున్నారు. ఈ అవగాహన వల్ల కాల్స్ సమయానికి రావడంతో, బాధితులకు, రోగులకు వేగంగా సహాయం పొందడం సాధ్యమవుతోంది. జిల్లాలో ఎక్కువగా నమోదవుతున్న కేసులు రోడ్డు ప్రమాదాలు, హార్ట్ స్ట్రోక్‌లు, డెలివరీ కేసులు, శిశువుల అత్యవసర పరిస్థితులే. ముఖ్యంగా హైవే ప్రాంతాల్లో ప్రమాదాల సంఖ్య అధికంగా ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ కేసులు ఎక్కువగా వస్తున్నాయి. రాత్రివేళల్లో ప్రమాదాల సంఖ్య మరింతగా పెరుగుతుండటంతో, సిబ్బంది అప్రమత్తంగా పనిచేస్తున్నారు.



**వనపర్తి జిల్లా 108 డిస్ట్రిక్ట్ మేనేజర్ మెహబూబ్ :** "వనపర్తి జిల్లాలో 108 అంబులెన్స్ సేవలు నిజంగా ప్రజలకు ప్రాణదాయకం. ఒక కాల్ %-% ఒక ప్రాణం అనే నినాదాన్ని నిలబెట్టుకుంటూ, మరింత సమర్థవంతంగా సేవలందించడమే మా లక్ష్యం. ప్రజలు చూపుతున్న విశ్వాసం, సహకారం ఈ సేవలకు మరింత శక్తినిస్తోంది. ప్రతి ఒక్కరూ అత్యవసర సమయంలో వెంటనే 108 నంబర్‌కి కాల్ చేయడం, అంబులెన్స్ వస్తున్నప్పుడు మార్గం ఇవ్వడం వంటి బాధ్యతలను నెరవేర్చితే మరిన్ని ప్రాణాలు రక్షించవచ్చు" అన్నారు

**అంబులెన్స్ డ్రైవర్ (పైలట్) కిరణ్ కుమార్ చారి :** అంబులెన్స్ డ్రైవర్ల




(పైలట్లు) పాత్ర కూడా అత్యంత కీలకమైందని వారు వాహనాన్ని ఘటనా స్థలానికి సమయానికి తీసుకెళ్లి, క్షతగాత్రులను లేదా రోగులను సురక్షితంగా ఆసుపత్రికి చేరుస్తున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో, హైవే ప్రాంతాల్లో మరియు వర్షాకాలంలో సవాళ్లు ఉన్నా వారు తమ బాధ్యతను విజయవంతంగా నిర్వర్తిస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక - ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా నిరసన




**గద్వాల్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాకేంద్రంలో కృష్ణవేణిచౌక్‌లో కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక – ప్రజా వ్యతిరేక ,కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా నిరసనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్, సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్ స్వామి, వివి నర్సింహ, సిఎల్‌సి జిల్లా అధ్యక్షుడు సుభాన్, ఆశన్న, నరసింహ మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీల దోపిడీకి వ్యతిరేకంగా, దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడాలని, పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని నాలుగు లేబర్ కోడ్లలకు వ్యతిరేకంగా బ్లాక్ డేని పాటించడం, విద్యుత్ సవరణ బిల్లు 2025 ను ఉపసవరించాలని, రుణమాఫీ చట్టం చేయాలని, తదితర డిమాండ్లపై పోరాటాలను ఉధృతం చేసినా, సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడం లాంటి అనేక కార్యక్రమాలను సంవత్సరాలుగా నిర్వహిస్తున్నా ,కేంద్ర పాలకులు స్పందించక పోగా కార్పొరేట్ అనుకూల విధానాలను బరితెగించి అమలు చేయటానికి పూనుకుంటు న్నారు. పంటలకు మద్దతు ధరల చట్టం చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని ,విద్యుత్ సవరణ బిల్లు 2025 ను ఉపసంహ రించాలని ,ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు అమలు చేయాలని రోజుకు 700 వేతనం ఇవ్వాలని, అకాల ఏకదాటి వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఆహార పంటలకు ఎకరాకు 25 వేలు ఉ ద్యాన వాణిజ్య పంటలకు ఎకరాకు 50,వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, 2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పంటలకు బోనస్ ఇవ్వాలని, లేబర్ కోడ్లను రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయటానికి ముమ్మర ప్రయత్నం చేస్తున్న కేంద్ర పాలకుల విధానాలను వ్యతిరేకిస్తూ భవిష్యత్తులో కార్మికులు, రైతాంగం ఐక్యమై ఉద్యమించి పోరాడాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

## సౌత్ జోన్ వాలీ బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** బుధవారం పాలమూరు విశ్వవిద్యా లయంలో అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించేట టువంటి సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ వాలీబాలు మహిళల మరియు పురుషుల జట్ల యొక్క ఎంపికలను ముఖ్య అతిథి పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,సౌత్ జోన్ లో పాల్గొన బోయే వాలీబాల్ క్రీడాకారులు క్రమశిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొనాలని అదేవిధంగా కష్టపడి పోటీలలో గెలుపొంది పాలమూరు విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో క్రీడాకారులకు మంచి సౌకర్యాలు ఉన్నటువంటి సింథటిక్ గ్రౌండ్, టేబుల్ టెన్నిస్, సెటిల్ బ్యాట్మెంటన్, బాస్కెట్బాల్, మరియు క్రికెట్ మైదానము ఉన్నాయని వీటిని మహిళా క్రీడాకారులు మరియు పురుష క్రీడాకారులు ఉపయోగించుకొ వాలని సూచించారు. సౌత్ జోన్ మరియు ఆల్ ఇండియా స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు ఉద్యోగాలలోమంచి రిజర్వేషన్ ఉంటుందని అలాంటి రిజర్వేషన్లు ఉపయోగించుకొని చాలా క్రీడాకారులు సెంట్రల్ గవర్నమెంట్ సర్వీసులలో సెలెక్ట్ అవుతూ ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై. శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ ఎం వి ఎస్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ ప్రొఫెసర్ సత్యభాస్కర్ రెడ్డి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్ రెడ్డి, మహబూబ్నగర్ వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ చిన్న వీరయ్య, వాలీబాల్ కోచ్ సుచైతన్ రెడ్డి, మహిళా వాలీబాల్ కోచ్ అండ్ సెలెక్టర్ గీత, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుంచి వచ్చిన పురుష మరియు మహిళా వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
27 నవంబరు 2025

## సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రధానికి వినతి. - టిఎస్ యుటిఎఫ్




**పాలమూరు సూర్య న్యూస్:** విద్యాహక్కు చట్టం అమలు, ఎన్సీటిఈ నోటిఫికేషన్ కి పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టిఈటి) నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) పిలుపు మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) జిల్లా కార్యాలయం నుండి ప్రధానమంత్రి కార్యాలయానికి గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా మెమోరాండం సమర్పించామని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రవికుమార్, ఎన్.వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెట్ పట్ల దేశవ్యాప్తంగా 25 లక్షల మంది, రాష్ట్రంలో 45 వేలమంది ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారని, 2010కి ముందు ఉపాధ్యాయులను మినహాయింపునిస్తూ విద్యాహక్కు చట్టాన్ని సవరించాలన్నారు. గత 15 ఏళ్లుగా ఉపాధ్యాయులు టెట్ వ్రాయలేదని, హఠాత్తుగా రెండేళ్ళలో టెట్ పాస్ కాకపోతే ఉద్యోగానికి ఉద్వాసన పలుకుతామని చెప్పడం సమంజసం కాదన్నారు. డిసెంబర్ 1 నుండి జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చట్టాన్ని సవరించి సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ కె.శివరాజ్,జిల్లా కమిటి సభ్యులు చిన్నయ్య పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయ పరిమితి పై రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు పాటించాలి:

### - ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి టైటస్ పాల్

**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేయడానికి ముందు ఎన్నికల ప్రచార ఖర్చు నిర్వహించుటకు ‘ప్రత్యేక బ్యాంకు ఖాతాను ఏదేని బ్యాంకు లో జిల్లా లో ఎక్కడైనా తెరవాలని పంచాయతీ ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి టైటస్ పాల్ తెలిపారు. పోటీ చేయు అభ్యర్థి లేక అతని/ఆమె ఎన్నికల ఏజెంట్ జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయాలని సూచించారు.ప్రచారం కొరకు చేయు ప్రతి ఖర్చు కూడా బ్యాంకు అకౌంట్ నుండి విత్ డ్రా చేసి నిర్వ హించాలని ఆయన పేర్కొన్నారు. 5 వేల రూ.లకు మించి ఎన్నికలు ప్రచార ఖర్చు నగదు లావాదేవీలు జరప రాదని తెలిపారు. పోటీ చేయు అభ్యర్థి లేదా అతని ఏజెంట్ దగ్గర 10 వేల రూ.ల నగదు కలిగి ఉండరాదని స్పష్టం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేలకు మించి జనాభా వున్న గ్రామ పంచాయతీలకు సర్పంచ్. గా పోటీ చేయు అభ్యర్థులు 2 లక్షల 50 వేల రూ.ల వరకు, వార్డు మెంబర్ పోటీ చేయు అభ్యర్థి 50 వేల రూ.ల వరకు గరిష్ఠ పరిమితి వరకు ఎన్నికల ప్రచారానికి ఖర్చు చేయవచ్చని తెలిపారు. 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామ పంచాయితీకి సర్పంచ్ గా పోటీ చేయు అభ్యర్థి ప్రచార నిమిత్తము లక్షా 50 వేల రూ.ల వరకు, వార్డు మెంబర్ గా పోటీ చేయు అభ్యర్థి 30 వేల రూ.ల గరిష్ఠ పరిమితి వరకు ఖర్చు చేయ వచ్చని ఆయన తెలిపారు. పోటీ చేయు అభ్యర్థులు నిర్ధారించిన నమూనా ఫారాలు ద్వారా అనుమతించిన ఖర్చును మాత్రమే నమోదు చేయాలన్నారు.పోటీ చేయు అభ్యర్థులందరు ఎన్నికల కొరకు ప్రారంభించిన బ్యాంకు ఖాతా నుండి ఆర్ టి జి ఎస్, నెఫ్ట్ , క్రాస్ చెక్, ద్వారా చెల్లింపులు జరపాలన్నారు. తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం 2018,సెక్షన్ 237 ప్రకారం ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థి ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 45 రోజుల లోపు సంబంధిత ఎం .పి.డి.ఓ కి నిర్ణయించిన ఫార్మాట్‌లో సమర్పించాలని, లేనిచో ఎన్నికైన తరువాత అనర్హులుగా ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## నీలకంఠేశ్వర స్వామి ఆలయానికి 1,11,116 విరాళం అందించిన భద్రాద్రి ఆలయ పౌండ్ షన్ సభ్యులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** పట్టణంలోని చారు బావి సమీపంలో ఉన్న శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయ ద్వారం నిర్మాణం కోసం పేరపల్లి వాస్తవ్యులైన భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ తరపున రూ.1,11,116 విరాళం అందజేశారు ఈ విరాళాన్ని ఫౌండేషన్ అధ్యక్షులు పిల్లికండ్ల గిరామకృష్ణ (ఉపాధ్యాయుడు) తల్లి దండ్రులు పిల్లికండ్ల జయశ్రీ వెంకట్రాముల చేతుల మీదుగా డా. మదన్ మోహన్ రెడ్డి, ఆర్ ఎస్ ఎస్ సంఘచాలకుల ఆధ్వర్యంలో దేవాలయ ధర్మకర్తలైన బిందగి బాలరాజు, దత్తప్ప, ఆచార్యులు వెంకటేష్ లకు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులంతా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సతీష్ కుమార్, నక్క సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను ఉపసంహరించుకునే దాకా పోరాటం

### - రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, సంఘాల నాయకులు






**పాలమూరు సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం దొడ్డి దారిన కార్మిక కోడ్లను అమలు చేస్తే ఊరుకోమని, కార్మికవ్యతిరేక లేబర్ కోడ్లను ఉపసంహరించుకునే దాకా పోరాటం చేస్తామని రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. అత్యంత దుర్మార్గంగా కార్మిక,రైతుల నల్ల చట్టాలు అమలుకు ప్రయత్నించడం సరికాదన్నారు. లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని, విదేశీపత్తిపై సుంకాన్ని ఎత్తివేయొద్దని, స్వదేశీ పత్తి రైతుల నుండి ఎకరాకు 14 కింటాలు పత్తి కొనుగోలు చేయాలని కోరుతూ బుధవారం మహబూబ్ నగర్ గడియారం చౌరస్తాలో కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. స్థానిక టౌన్‌హాల్ నుండి క్లాక్‌టవర్ వరకు నిర్వహించిన ర్యాలీ, ధర్నా,సభలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు, సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, జిల్లా కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి, టియూసిఐ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సి వెంకటేష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవదానం, సాంబశివుడు ఏఐటీయూసీ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కృష్ణ, సురేష్, ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, రాముల యాదవ్, రామ్మోహన్,లు మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఐదేళ్ళ క్రితం రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించి, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను చాప కింద నీరుల అమలు చేయడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రాజధాని సరిహద్దుల్లో 13 నెలల పాటు రైతులు సాగించిన వీరోచిత పోరాటంలో 750 మంది రైతులచావుకు కారణమైన బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకురావడం దుర్మార్గం అన్నారు. కార్మికుల వరంలాంటి 29 చట్టాలను మార్చిందని, 4 లేబర్ కోడ్ల ద్వారా 8గంటల పని దినాలను 12 గంటలకు పెంచడం సమంజసం కాదన్నారు. కార్మిక హక్కులు కాల రాసి, కార్మిక శ్రమ దోపిడీకి గురి చేసే విధానాలపై రైతు, కార్మిక, వ్యవ సాయ కార్మిలను చైతన్యం ఆందోళన తీవ్రం చేస్తామని, తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా కార్మిక సంఘాల నాయకులు పోలే జగన్, కడియాల మోహన్, సిహెచ్ రామచందర్, నర్సింలు, దేవదాస్, లక్ష్మయ్య, వి.కురుమూర్తి, బి.చంద్రకాంత్, రాజ్ కుమార్, హనుమంతు, ఎర్ర నర్సింలు, ప్రభాకర్, కేశవులు, ఖాదర్ పాల్గొన్నారు. ఎల్ఐసీ కార్యాలయం దగ్గర కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను నిరసిస్తూ దేశవ్యాప్తం నిరసనలో భాగంగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షులు వీ. రాజేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం ఎల్ఐసి కార్యాలయం ముందు ఉద్యోగులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచ్‌కార్యదర్శికరుణాకర్, ఉద్యోగులు సత్యనారాయణ, రాజేందర్, ఇష్రత్ అలీ,ఖదీర్,రాఘవేంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై మాట తప్పిన కాంగ్రెస్

### - బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** బిసి రిజర్వేషన్ల విషయంలో రేవంత్ సర్కార్ అన్ని తెలిసి బీసీలకు ఆశలు రేపి మాటతప్పి నయవంచనకు గురి చేసిందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ,కామారెడ్డి డిక్లరేషన్లో 42% బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ప్రకటించి అధికారంలోకి రావడానికి బీసీలను వాడుకొని,మోసం చేసి 46 జీవోను తీసుకొచ్చి 17.08 శాతానికి పరిమితం చేసిన కాంగ్రెస్ పార్టీకి బీసీ సమాజం తగిన బుద్ధి చెప్తుందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం సమగ్ర కుల గణన తర్వాత బిల్లులు అని ఢిల్లీలో ధర్నా, ఆర్డినెన్సు, జీవోల పేరిట అడుగడుగునా ఇష్ట రాజ్యాంగ ముందుకు పోయి చట్టాలను కోర్టు తీర్పుల నిబంధనలకు విరుద్ధంగా ముందుకెళ్లి ఈరోజు బీసీలను నయవంచనకు గురి చేసిందన్నారు. నోటిఫికేషన్లు ఇచ్చిన బీసీ భావజాలాన్ని గ్రామ గ్రామాన తెలియజేసి బీసీలకు జరిగిన అన్యాయాలను తెలియజేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వు స్థానాల్లో కూడా బీసీలను గెలిపించుకునేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. రేవంత్ రెడ్డి మంత్రి మండలి లోని బీసీ మంత్రులందరూ 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి 17.08 శాతానికి పరిమితి చేసిన వారు బీసీ సమాజానికి ఏమి సమాధానం చెప్తారని ఆయన ప్రశ్నించారు. వెలుమల ప్రభుత్వాన్ని గద్దె దించి రెడ్డి రాజ్యం తెచ్చుకునేందుకు బీసీలను ఒక పావుగా వాడుకొని గద్దెనెక్కి ఈరోజు రిజర్వేషన్ల హామీని విస్మరించి బీసీ రిజర్వేషన్లు తగ్గించి తీవ్ర అన్యానికి గురి చేయడం జరిగిందని శ్రీనివాస్ సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షుడు పాలమూర్ వెంకటేష్ గౌడ్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ చిట్లపల్లి దుర్గేష్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బుదిరి శేఖర్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులు వెల్ఫేర్ బోర్డు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా లేబర్ అధికారి రాజ్ కుమార్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా కార్యాలయంలో బుధవారం భవనిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు పథకాల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు జిల్లా అధ్యక్షులు టి లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా లేబర్‌అధికారి %జీ%. రాజ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న వెల్ఫేర్ బోర్డులోని కొన్ని నిబంధనలు సడలించి గతంలో ప్రమాదవశాత్తు కార్మికుడు చనిపోతే ఆరు లక్షల 30 వేల మాత్రమే ఇన్సూరెన్స్ వచ్చేది సడలించిన నిబంధనల ఆధారంగా ఈరోజు ప్రమాదవశాత్తు కార్మికులు చనిపోతే ఆరు లక్షల 30000 నుండి పది లక్షలకు పెంచడం జరిగింది గతంలో సహజ మరణానికి లక్ష 30000 ఉంటే రెండు లక్షలకు పెంచడం జరిగింది అంగవైకల్యం చెందుతే ఐదు లక్షల వరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది దీంతోపాటు ఇన్సూరెన్స్ కార్డు ఉన్న ప్రతి కార్మిక కుటుంబానికి రెండు పెళ్లిళ్లకు 30, 30 వేలు రెండు డెలివరీలకు 330000 చేయూతనిచ్చేటట్లు వెల్ఫేర్ బోర్డులో ఉన్నది 18 ఏళ్లు నిండిన 59 సంవత్సరాలు లోపు ఉన్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడు ఈ ఇన్సూరెన్స్ కార్డు పొందాలని సూచించారు ఇన్సూరెన్స్ కార్డు కోసం మద్యత లారీలను పైరవీకాలను ఆశ్రయించవద్దని నేరుగా జిల్లా లేబర్ కార్యాలయానికి వచ్చి లేబర్ కార్డు పొందే విధానం తెలుసుకొని నేరుగా కార్మికులే లేబర్ కార్డు పొందవచ్చు గతంలో రెన్యువల్ కాకుండా ల్యాబ్స్ అయినటువంటి ఇన్సూరెన్స్ కార్డులకు కూడా ఆఫీస్ దగ్గర సహకారం తీసుకొని రెన్యువల్ చేయించుకోవచ్చు బహనిర్మాణ కార్మికుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు పెడుతున్నానని దీనిని జిల్లాలో ఉన్నటువంటి లక్షలాదిమంది భవనిర్మాణ కార్మికులు ఉపయోగించుకోగలరు కార్మికులను కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ కల్వకుర్తి లేబర్ ఆఫీసర్ భవన నిర్మాణ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు కానాపురం సత్యం టౌన్ గౌరవ అధ్యక్షులు గట్టు శ్రీను ,ఆనందు, రఘు, సిమ్మయ్,యజానకి రాముడు ,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్‌ను ఢీకొన్న ఆటో : ఇద్దరి గాయాలు

**గోపాలపేట సూర్య :** గోపాల్పేట మండలం జాంప్ల తాండ దగ్గర మోటార్ సైకిల్ ఆటో ఢీకొట్టడంతో ఇద్దరికీ గాయాల సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకున్నది వివరాలు ఇలా ఉన్నాయి కిష్టాపురం తండాకు చెందిన అన్నా చెల్లెలు శేఖరు పుష్పాలు మండల పరిధిలోని జాంప్లతాండకు మోటార్ సైకిల్ పై వెళ్లుచుండగా తాండ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో శేఖర్‌కు తలకు పుష్పలతకు కాలుకు బలమైన గాయాలు కావడంతో వారిని 108 వాహనంలో వనపర్తి ఆస్పత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



**కోడేరు, సూర్య న్యూస్:** మండల పరిధిలోని పసుపుల గ్రామానికి చెందిన ఎంపీ యుపిఎస్ పాఠశాలలో వైద్య సిబ్బంది బుధవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థుల యొక్క హైటు బరువు కొలతలను చెకప్ చేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులకు మందులను పంపిణీ చేసి సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.వెంకటయ్య మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు తీవ్ర అన్యాయం.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ సంఘం జేఏసీ నాయకులు అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. 70 ఏళ్ల లో బీసీలకు రాజ్యాంగ పలాలు అందకపోవడం బాధాకరమన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి 13శాతం ఇవ్వడం పై బీసీ జేఏసీ నాయకులు మండిపడ్డారు, స్థానిక సంస్థల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను గెలిపించడం ఒక్కటే మార్గమని వారు సూచించారు, బీసీ రిజర్వేషన్లు అణగదొక్కుతున్న పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు, బీసీలకు రాజ్యాధికారం దిశగా ప్రతి బీసీ తన సత్తా ఏంటో చూపాలని బీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బిసి జేఏసీ నాయకులు తదితరులు ఉన్నారు.

## స్నేహితుడికి అండగా నిలిచిన తోటి స్నేహితులు.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి డివిజన్ పరిధిలోని వంగూరు మండలం జాజాల గ్రామానికి చెందిన పులిజాల కృష్ణయ్య భార్య నాగమణి బుధవారం అనారోగ్యంతో మృతి చెదారు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం కల్పించారు, మృతురాలు అంత్యక్రియల నిమిత్తం పదవేల రూపాయల నగదును అందజేశారు, ఈ కార్యక్రమంలో మిత్రులు సురేష్, గౌతమ్, శేఖర్, సీతరాముడు, ఫారుఖ్, దినేష్ రెడ్డి, సైదులు ఉన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి జైలు శిక్ష. ఎస్సై మాధవరెడ్డి.




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి జైలు శిక్ష విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. బుధవారం ఎస్సై తెలిపిన వివరాలు.... వెల్దండ మండలం రాచూరు గ్రామానికి చెందిన కోరాకుల వెంకటేష్ కు మూడు రోజుల జైలు శిక్ష, 500 జరిమానా, కల్వకుర్తి పట్టణానికి చెందిన దోర్నాల సంతోష్ రెడ్డి కు రెండు రోజుల జై శిక్ష, 500 జరిమానా, నల్గొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన సుంకోజు ఆకాష్ చారి కి రెండు రోజుల జైలు శిక్ష 500 జరిమానా కల్వకుర్తి సివిల్ జూనియర్ న్యాయమూర్తి కావ్య విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి వెల్లడించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు.

## రాజ్యాంగం గొప్పతనాన్ని స్మరించుకోవాలి : కళాశాలలో ప్రిన్సిపాల్



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని వివిధ పాఠశాలలో ,కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సైదులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం గురించి అనేక విషయాలను అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు, మన రాజ్యాంగం గొప్పతనాన్ని స్మరించుకుంటూ అందులో పొందుపరచిన ఆదర్శాలు మరియు విలువల పట్ల మన నిబద్ధత పునరాంకితం అవుదామని పేర్కొన్నారు. దేశ పౌరులుగా మన హక్కులను సద్వినియోగం చేసుకుంటూనే మన బాధ్యతలు కూడా విశ్వరించకూడదని తెలిపారు. ఈ గొప్ప రాజ్యాంగాన్ని కట్టుబడి ఉందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఏ కురుమూర్తి, విశ్వేశ్వర్, సునీల్ కుమార్ రెడ్డి ,శ్వేతా, లలితమ్మ, పావని ,స్వాతి, విశ్వాస్ ,దేవిదాస్ ,రమణ కుమార్, బాలకృష్ణయ్య ,బషీర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. డిగ్రీ కళాశాలలో..లిప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కళాశాలలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలదండ వేసి రాజ్యాంగం యొక్క విశిష్టతను ప్రిన్సిపాల్ గోపాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అసౌకర్యాల మధ్యన హమాలీలు విశ్రాంతి భవనం లేక ఇబ్బందులు



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** వ్యవసాయ మార్కెట్ యార్డులో పని చేసే హమాలీలకు సౌకర్యాలు లేక అసౌకర్యాల మధ్యనే కాలం వే లువ వేస్తున్నారు. అల్లంపూర్ చౌరస్తా లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సుమారు 300 మంది హమాలీలు నిత్యం మూటలు మోసే పంటల మీద నిమగ్నమై అవుతున్నారు. మార్కెట్ యార్డ్ లో పనిచేసే హమాలీలకు విశ్రాంతి భవనము నీటి సౌకర్యాలు స్నానపు గదులు దుస్తులు తదితర వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది. కానీ 30 సంవత్సరాల నుంచి మార్కెట్ యార్డ్ లో పనిచేస్తున్న ఇంతవరకు విశ్రాంతిభవనం లేకపోవడంతో నేల మీద మట్టి మీద కూర్చుని భోజనాలు చేసే పరిస్థితి ఏర్పడింది అపరి శుభ్రమైన వాతావరణంలో కూర్చొని భోజనాలు చేసే పరిస్థితి అల్లంపూర్ చౌరస్తాలో మార్కెట్ యార్డ్ లో పనిచేసే హమాలీలకు నిత్యము ఇబ్బందులతోనే పనులు చేసి అలసట తీసుకునేందుకు అవకాశం లేకుండా పోయింది. ప్రభుత్వం ఉన్నతాధికారులకు పలుమార్లు వసతులు కల్పించండి అని చెప్పిన పట్టించుకోవడంలేదని హమాలీల యూనియన్ నాయకుడు ఉస్మాన్ ఆవేదన వ్యక్తపరిచారు. ఆరు నెలల పాటు నిత్యం పనులు ఉన్న మంచినీటి కూడా నోచుకోలేని పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారుల స్పందించి హా మలీలకు సౌకర్యాలు ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మరియు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ ను కలిసిన తెలంగాణ రాష్ట్ర టెలికం అడ్వైసరీ కమిటీ సభ్యుడు మహమ్మద్ ఇస్మాయిల్



**అలంపూర్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు నియోజకవర్గంలోని గ్రామాలలో మసీదు పేర్ల లపై ఉన్న మసీదు మాన్యం భూములను వాటి ఇనాం దార్లు సాగు చేస్తూ వారి సొంత అవసరాలకు వాడుకుంటున్నారే తప్ప.. మసీదు బాగోగులు కానీ.. బోధనలు చేసే ఇమాములు మరియు మౌసన్ లను పట్టించుకోవడంలేదని.. పలుమార్లు వక్ఫ్ బోర్డు అధికారి కి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని.. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్.. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ కు తెలంగాణ రాష్ట్ర టెలికం అడ్వైసరీ కమిటీ సభ్యుడు మహమ్మద్ ఇస్మాయిల్ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరాజ్, గోకారి, ర్యాలంపాడు రఫీ పాల్గొన్నారు.

## ఆంగ్ల అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రధానం



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన ఆంగ్ల అధ్యాపకుడు ఎండి.మహబూబ్ పాషా ప్రతిష్ఠాత్మకమైన సన్‌రైజ్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ బిరుదును అందుకుని విశిష్ట గౌరవాన్ని సొంతం చేసుకున్నారు.ఆంగ్ల సాహిత్యంలో ప్రముఖ కవుల కవిత్వం, వారి రచనా శైలి, భావవ్యక్తీకరణ, సాహిత్య సామాజిక సందర్భాలపై ఆయన చేసిన లోతైన పరిశోధనను విశ్వవిద్యాలయం ప్రశంసించింది.భాషపై తనకున్న అభిరుచి,సాహిత్యంపై అపారమైన ప్రేమే ఈ పరిశోధనకు ప్రేరణయి నిలిచిందని డా.మహబూబ్ పాషా తెలిపారు.విద్యార్థులకు బోధన చేస్తూనే తన శాస్త్రీయ పర్యవేక్షణలో పరిశోధనను పూర్తి చేయడం సవాలుతో కూడుకున్నదైనా, అది తనకు ఆనందాన్నిచ్చిందని పేర్కొన్నారు. ఆంగ్ల సాహిత్యం పట్ల యువతలో ఆసక్తి పెంపొందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా తన పరిశోధన ప్రయాణంలో తోడ్పాటును అందించిన గురువులకు, సహచర ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, అలాగే అన్ని సందర్భాల్లో ధైర్యం నింపుతూ నిలిచిన కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.విద్యారంగానికి తన వంతు సేవలను మరింత విస్తరించాలనే సంకల్పంతో ఉన్నట్లు పేర్కొన్నారు.స్థానిక విద్యావేత్తలు, ప్రజా ప్రతినిధులు, సహచర ఉపాధ్యాయులు ఆయనకు ఈ విజయంపై అభినందనలు తెలియజేశారు.

## భూములు కోల్పోయిన రైతుల భూ రికార్డులను పరిశీలించిన అధికారులు



**కోడేరు, సూర్య న్యూస్ :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏదుల రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన తీగలపల్లి గ్రామ భూనిర్వాసితులకు దశాబ్ద కాలంగా నష్టపరిహారం అందకపోవడంతో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సహకారంతో రైతులు చేసిన ఆందోళనకు స్పందించిన జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో బుధవారం భూములు కోల్పోయిన రైతుల రికార్డులను పరిశీలించారు. మరొకసారి రికార్డులను పరిశీలించి నష్టపరిహారం చెల్లించడం కోసం పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్ కు నివేదికలు పంపుతామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్, సర్వే విభాగం డిప్యూటీ ఇన్స్పెక్టర్ బాబు లతోపాటు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. నరసింహ బాధిత రైతులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలకు 5 కేంద్రాలు ఎంపీడీవో శ్రీపాద



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని 13 గ్రామ సర్పంచులకు, అలాగే 118 వార్డులకు రాష్ట్ర ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చింది దీనిలో భాగంగా ఆత్మకూరు మండలం రెండో విడతలో ఎన్నికలు జరగనున్నట్లు బుధవారంఆయన తెలిపారు. మండలంలో తిప్పడం పల్లి కేంద్రం నందు ఆరేపల్లి, తిప్పడం పల్లి గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్లు నామినేషన్ వేయవచ్చని, జూరాల కేంద్రం నందు బాల కిష్టాపురం, గుంటిపల్లి జూరాల గ్రామ సర్పంచులు వార్డు మెంబర్లు నామినేషన్ వేయవచ్చని, మోట్లంపల్లి కేంద్రం నందు మేడపల్లి, మోట్లంపల్లి,దేవరపల్లి గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు పైన పేర్కొన్న కేంద్రాలలో నామినేషన్ దాఖలు చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కేంద్రాలు గ్రామపంచాయతీ భవనాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నామినేషన్ ప్రారంభం 30న ప్రారంభమవుతుందని, ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని రాజకీయ పార్టీల నాయకులు గమనించాలని తెలిపారు.

## ఐజ బ్రైట్ స్టార్ పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ఐజ సూర్య న్యూస్ :** అయిజలోని బ్రైట్ స్టార్స్ హై స్కూల్ ప్రాంగణంలో బుధవారం రోజున భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి అత్యున్నత విలువలకు పెద్ద పీట వేస్తూ, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించిన రూపకర్తలను ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ జె.పి.ఎస్తేరూ ప్రిన్సిపాల్ పి. దివ్య జ్యోతి లు భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం మన దేశంలోని పౌరులందరికీ అందించిన హక్కులు, విధులను విద్యార్థులు తప్పనిసరిగా తెలుసుకోవాలని, రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని, ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఒకరికొకరు భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో భారత రాజ్యాంగం రాజ్యాంగాన్ని పరిరక్షించాలి.

### బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాగు రాంబాబు



**అలంపూర్ సూర్య న్యూస్ :** భారత రాజ్యాంగాన్ని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆగిపోగు రాంబాబు అన్నారు. ప్రాథమిక హక్కులు, నైతిక విలువలు, రిజర్వేషన్లు, ఓటు హక్కు, విద్యాహక్కు చట్టాలను భారత రాజ్యాంగము మనకు అందించిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆయన బుధవారం ఇటిక్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పాలనలో భారత రాజ్యాంగము ప్రమాదంలో ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి పరోక్షంగా రిజర్వేషన్లను తీసేయడానికి కేంద్ర ప్రభుత్వము కుట్రలు చేస్తుందన్నారు. దేశంలోని ముస్లింలు, క్రైస్తవులకు ఓటు హక్కులను తీసేస్తామని బహిరంగంగా కేంద్ర ప్రభుత్వము ప్రకటనలను చేస్తుందన్నారు. యూనిఫామ్ సివిల్ కోడ్ ను అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు చెందిన హక్కులను కాల రాయడానికికేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కురువ రామకృష్ణ, అడ్వకేట్ యాకోబ్, జాన్, అబ్రహాము, గోపి, రాజు, దావీదు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు

### అధికారులు, సిబ్బంది చేత భారత రాజ్యాంగం పీఠికను ప్రతిజ్ఞ



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** దేశంలో అన్ని వర్గాల వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతున్నాయంటే అది రాజ్యాంగం కల్పించిన గొప్పతనమేనని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో నవంబర్ 26, భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీతతో కలిసి రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యతను వివరించి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేత భారత రాజ్యాంగం పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతున్నాయంటే అది రాజ్యాంగం కల్పించిన గొప్పతనమేనని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు అందరూఫలాలు అందుకుంటున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, కలెక్టరేట్ ఏవో భాను ప్రకాష్, డిపిఆర్ఓ సీతారాం నాయక్, డిఆర్డిఓ ఉమాదేవి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అదనపు ఎస్పి రియాజ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని నారాయణపేట జిల్లా అదనపు ఎస్పి ఎండి.రియాజ్ హుల్ హక్ తెలిపారు. బుధవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో భారత రాజ్యాంగ పీఠిక ను పోలీస్ అధికారులు సిబ్బంది అందరు చదివారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతు భారత రాజ్యాంగాన్ని రూపొందిం చడంలో ప్రధాన పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా పిలుస్తామని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం అని ఇది ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభాత్రత్వం, వంటి హక్కులను అందిస్తుంది అని తెలిపారు. ఈరోజు మన హక్కులు బాధ్యతలు గుర్తు చేసుకోవాలని భారత రాజ్యాంగం ఇచ్చిన విలువలను కాపాడుకోవా లని, రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత దానికనుగుణంగా నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, శివశంకర్, నరేష్, పురుషోత్తం, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతున్నదని సంఘం నాయకులు పేర్కొన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు టి. ఆశప్ప, ఎస్.విజయ్ కుమార్, సత్యనారాయణ, శరణప్ప, బుల్లెట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి




**మదనాపురం సూర్య:** భారత రాజ్యాంగం పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని కెవిపిఎస్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మ్యాతరి వెంకట్ రాములు అన్నారు. బుధవారం నాడు మదనాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నాయకులందరూ కలిసి రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశ రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ దేశ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు గౌరవించాలని అన్నారు. రాజ్యాంగాన్ని చారిత్రాత్మకంగా ఆమోదించడాన్ని గుర్తు చేసుకుంటూ దేశ పురోగతికి మార్గనిర్దేశం చేయడంలో శాశ్వత పాత్ర పై నొక్కి చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్ కుమార్,నాగన్న యాదవ్, వాసిరెడ్డి, జగదీష్, రామకృష్ణ, మండల మాజీకో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, పిఎన్ఎమ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, చిరంజీవి, మన్యం, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా ప్రతిజ్ఞ





**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులు, సిబ్బంది చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యమైన మన దేశ రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు వుందని అన్నారు. రాజ్యాంగం పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి వుండాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,డి.పి.ఓ నిఖిల, సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ ప్రతిజ్ఞ



**పాలమూరు సూర్య న్యూస్:** భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఎస్పీ డీ. జానకి ఆమె ఎస్పీ కార్యలయం ఆవరణలో పోలీసు సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగ విలువల పట్ల అవగాహన కలిగి ఉండాలని, బాధ్యతతో సేవలందించాలని సూచించారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలతో పాటు బాధ్యతలు కూడా ఉంచిందని పేర్కొన్నారు. ప్రజల హక్కులను కాపాడుతూ, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సేవలందించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్ బీ రత్నం, సురేష్ కుమార్, డీ ఎస్పీ రమణా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ బాలరాజ, ఆర్ ఐ కృష్ణయ్య, నగేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరకద్రలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**దేవరకద్ర సూర్య న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలందరికి నాయ్యం స్వేచ్ఛ సమానత్వం, సౌబ్రాతృత్యాలను అందిస్తూ రూపొందింపబడిన మన భారత రాజ్యాంగం1949, నవంబర్ 26 న ఆమోదింపబడిన సందర్భంగా దేవరకద్ర మండలం కేంద్రంలోని బుధవారం నాడు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద దేవరకద్ర అంబేద్కర్ నగర్ కాలనీవాసులు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె.రాజు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నారూ. ఈ కార్యక్రమంలో మరియు మాజీ ఎంపీటీసీ కె.జగన్, గద్దమీది రాజు,ఉస్కీళ్ల బాలు,శ్రీను,రాకొండ శ్రీను,స్టేషన్ శ్రీను,చందు,నరేష్, వంశీ,రాజు,హర్ష ,వెంకటేష్,పాల్గొన్నారు.

## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం



**గద్వాల సూర్య న్యూస్:** జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రాజ్యాంగం ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ డి. ఉదయ నాయక్ ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులకు రాజ్యాంగంలోని మౌలిక హక్కులు, మౌలిక కర్తవ్యాలు, సెక్షన్లు మరియు వివిధ ఆర్టికల్స్ గురించి విపులంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, ప్రతి పౌరుడి నిత్యజీవితాన్ని ప్రభావితం చేసే శక్తివంతమైన మార్గదర్శక గ్రంథమని చెప్పారు. ముఖ్యంగా పోక్సో చట్టం, బాల కార్మిక నిషేధ చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం వంటి చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, చిన్నారుల రక్షణ మరియు మహిళా భద్రతపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్లు వి. రాజేందర్, బి. శ్రీనివాసులు, డి. లక్ష్మన్న స్వామి, కళాశాల ప్రిన్సిపల్ జి. కృష్ణ, మరియు ఎస్ ఐ జాహంగీర్ పాల్గొన్నారు. విద్యార్థులు రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేసి, సమాజ సేవలో తమ వంతు పాత్ర పోషించాలని ప్రతిజ్ఞ చేశారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం రాజ్యాంగ పీఠికను చదివారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన కొక్కు శంకర్ మాట్లాడుతూ, ఈ దేశంలో కుల,మత భేదాలకు అతీతంగా అన్ని వర్గాలకూ సమాన హక్కులు కల్పించిన ద్రష్టా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు అగ్రవర్ణ పేదలందరికీ భారత రాజ్యాంగం రక్షణ కవచంలా నిలుస్తోందన్నారు. రాజ్యాంగాన్ని ప్రమాదంలోకి నెడుతున్న ప్రయత్నాలను నిలువరించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిదేనని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి కొండన్ భరత్, జోగిని వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షురాలు హాజమ్మ, మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గోపాల్, సామాజిక కార్యకర్తలు నర్సిములు, వర్ష, భారతీ, బహుజన సమాజ్ పార్టీ మండల ఇంచార్జి కొక్కు గౌతమ్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ప్రతి భారతీయుడికి గర్వకారణం : బీజేపీ అధ్యక్షులు రామాంజనేయులు



**గద్వాల్ సూర్య న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రం నందు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు టి రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఉపోద్ఘాతం చదివి వినిపిస్తూ, రాజ్యాంగం యొక్క మహత్తును, ప్రతి పౌరుడు పాటించాల్సిన కర్తవ్యాలను వివరించారు. మన దేశ ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందేలా రూపొందించబడిన భారత రాజ్యాంగం, ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. 1949 నవంబర్ 26న ఆమోదించబడిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్,అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, బిజెపి నాయకులు రఘు గౌడ్,పాండు, అశోక్,వంశీ తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**మక్తల్ సూర్య న్యూస్ :** స్థానిక కేశవనగర్ కర్రేమ్మ దేవాలయం ఆవరణలో బుధవారం భారత రాజ్యాంగం ఆమోదం పొందిన రోజు, టీఎంఆర్‌పీఎస్ తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీఎంఆర్‌పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు కర్రెం ఆంజనేయులు మాదిగ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదం పొంది 76 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యావత్ దేశ ప్రజలంతా బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలలు అలంకరించి నివాళులర్పించడం జరిగిందన్నారు. రాజ్యాంగం ఆమోదం పొందిన ఇదే రోజున టీఎంఆర్‌పీఎస్ కూడా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగల పట్ల జరుగుతున్న కుల వివక్షత, దౌర్జన్యాలను అరికట్టేందుకు గాను 2015 నవంబర్ 26న ఈ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టీఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో కమిటీలను నిర్మించుకొని, ఏబీసీడీ వర్గీకరణ కొరకు నిరంతరం చలో ఢిల్లీ, వివిధ జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు, ధర్నాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ పోరాటాల ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఆగస్టు 1న వర్గీకరణ బిల్లును ఆమోదింపజేసి బిల్లు పాస్ చేయడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణలోని అన్ని జిల్లాల మాదిగలు ఎప్పటికీ రుణపడి ఉంటామని ఈ సందర్భంగా కర్రెం ఆంజనేయులు మాదిగ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్‌పీఎస్ జిల్లా గౌరవ సభ్యులు కె. నాగేష్, ఎంఆర్. కొండయ్య, కె. బాబు, కె. లక్ష్మీ, కె. శివరాజ్, కె. లింగప్ప, కె. లిక్కెప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్‌లో పశువుల సమస్య తీవ్రతరం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ గ్రామంలో రైతుల పొలాల్లో ఆవులు, బర్రెలు గుంపులుగా చేరి మేత మేయడం కలకలం రేపింది. దీంతో రైతులు ఆ పశువులను మక్కా మసీదు వెనక బంధించారు. రైతులు పశువుల యజమానులు వెంటనే గ్రామపంచాయతీ కార్యాలయానికి లేదా పోలీస్ స్టేషన్‌కు హాజరుకావాలని కోరారు. గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు బుధవారం తెలిపారు గత కొన్ని రోజులుగా ఆవులు, బర్రెలు రోడ్లపైకి గుంపులుగా వచ్చి నిలుస్తున్నాయి. దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు.

## తపస్ మక్తల్ మండల నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షుడు బొమ్మపాడు రవీందర్ ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్‌లు ఏకగ్రీవం







**మక్తల్ సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. తపస్ మండల అధ్యక్షులుగా బొమ్మపాడు రవీందర్, ప్రధాన కార్యదర్శిగా రాకేష్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా నరసింహులును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి భీమ్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు, విద్యార్థుల విద్యా ప్రగతికోసం అహర్నిశలు పనిచేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు షేర్ క్రిష్ణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, ఎన్నికల పరిశీలకులు నాగార్జున, నర్సిరెడ్డి, వెంకట్ రాములు,సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నారాయణపేట ఎస్ఈగా నవీన్ కుమార్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట నూతన సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.ఈ.గా నవీన్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖ అధికారులు, 1104 యూనియన్ తరపున సర్కిల్, డివిజన్ నాయకులు మొగులప్ప, శ్రీధర్ రెడ్డిలో ఆద్వర్యంలో నూతన ఎస్.ఈ. నవీన్ కుమార్‌కు శాలువా, పూలమాలతో సన్మానించారు. ఉమ్మడి జిల్లా పరిధిలో డి.ఈ.గా ఇక్కడ పని చేసిన సందర్బాన్ని గుర్తు చేశారు. జిల్లాలో అన్ని విభాగాల్లో ఉన్న సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ఈ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్.ఈ. నవీన్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఈ. నర్సింహ రావు, డిఈటి. జితేందర్, ఏ.డి. సుధారాణి, మహబుబ్‌నగర్ ఏ.డి. చంద్రశేఖర్, జడ్చర్ల నవీన్ కుమార్, ఏఈ. వెంకట్ నారాయణ, ఏఈటి వెంకట్రామారెడ్డిలు పాల్గొన్నారు. నూతన ఎస్.ఈ నీ సన్మానించిన జిల్లా కాంట్రాక్టర్ యునియన్ అధ్యక్షుడు పోలెమోని కృష్ణ జిల్లా కాంట్రాక్టర్ జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోలెమోని కృష్ణ, కతాల్ అహమ్మద్, మోనోద్దిన్, తిప్రాస్‌పల్లి కృష్ణ, అశోక్ గౌడ్‌లు శాలువా పూలమాలతో సన్మానించారు.

## తనిఖీలలో అక్రమ మద్యం, వాహనం సీజ్: ఎస్సై శ్రీకాంత్ గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ కఠినంగా అమలు





**గద్వాల్ సూర్య న్యూస్ :** జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గద్వాల్ రూరల్ పోలీసులు ఎన్నికల కోడ్ అమలును కట్టుదిట్టం చేశారు. ఈ క్రమంలో పూడూరు స్టేజ్ వద్ద ఉదయం 11 గంటల సమయంలో ఎ.ఎస్సై రఘునాథ్, పిసీలు శ్రీనివాసులు, చంద్రశేఖర్, ప్రసాద్, రఘునాథ్‌లతో కూడిన బృందం వాహనాల తనిఖీ చేపట్టింది. తనిఖీల్లో ముష్టి నారాయణ అనే వ్యక్తి నడుపుతున్న %ూ 33 ు% 3741 నంబర్ ఆటోలో 839 బాటిల్స్‌లో మొత్తం 134 లీటర్ల అక్రమ మద్యం పట్టుబడింది. ఇట్టి మద్యం విలువ రూ.1,47,840. అక్రమ మద్యం, వాహనం సీజ్ చేసి గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, నిందితుడిపై కేసు నమోదు చేసినట్టు గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరి మృతి





**పెబ్బేరు సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని పెబ్బేరు పట్టణ శివారులోని ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైకు మీద వెళ్తూ రోడ్డు దాటుతుండగా ఓ కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ శివారులోని రంగాపూర్ బైపాస్ వద్ద జాతీయ రహదారిపై జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన ఎద్దుల రమేష్ (50) తన కుమార్తె భర్త అయిన కొల్లాపూర్ కు చెందిన ప్రవీణ్ (32) ఇద్దరూ కలిసి రంగాపురం నుంచి పెబ్బేరుకు బైక్ పై వస్తున్నారు. ఈ క్రమంలో బైపాస్ వద్ద రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి కర్నూలు వెళుతున్న కారు ఢీకొట్టడంతో రమేష్, ప్రవీణ్ ఇద్దరూ చెరో చోట తీవ్ర గాయాలతో రోడ్డుపై కింద పడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న నేషనల్ హైవే అంబులెన్స్ లో ఇద్దరినీ వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడు రమేష్ కు భార్య ముగ్గురు కూతుర్లు ఉన్నారు. మరో మృతుడు ప్రవీణ్ కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని పెబ్బేరు రెండో ఎస్ఐ దివ్య రెడ్డి తెలిపారు.

## మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మహాబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** భూత్పూర్ మండలంలో అమిస్తాపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. 5వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు రోజు ఎలా చదువుతున్నారు? రోజు స్కూల్ కి వస్తున్నారా? ప్రశ్నలు అడిగివారి నుంచి సమాధానాలు రాబట్టారు. పాఠశాలకు హాజరు కానీ విద్యార్థులు ఉన్నారా అని కలెక్టర్ అడిగారు. ప్రతి రోజు పాఠశాలకు విద్యార్థులు హాజరై ఉపాధ్యాయులు చెప్పిన బోధన పాఠ్యాంశాలు విని పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని వారికి తెలిపారు. అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనంను పరిశీలించారు అక్కడున్న ఉపాధ్యాయులతో తో మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థుల సంఖ్య ఎంత అని అడిగి పాఠశాల విద్యార్థుల సంఖ్య 144 ఉంది అని చెప్పారు. బోధన ప్రమాణాలు మరింత మెరుగుపరిచేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించింది. అక్కడున్న ఉపాధ్యాయులను స్కూల్ సమస్యలను గురించి అడిగి తెలుసుకుంది. నిర్మాణంలో టాయిలెట్స్ పనులు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు.

## ఎన్నికల అధికారులకు శిక్షణ : ఆర్డీఓ సురేష్



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లి మండల కాంప్లెక్స్‌లో బుధవారం సర్పంచ్ ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల అధికారులకు (రిటర్నింగ్) శిక్షణ నిర్వహించారు, ఆర్డీవో సురేష్ మాట్లాడుతూ ఈనెల 27న సర్పంచ్ ల ఎన్నికల కోసం నామినేషన్లస్వీకరణపై తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు నిబంధనలను వివరించారు, మండలంలో తెలకపల్లి గౌరారం పెద్దూరు కారువంగ అనంత సాగర్ ఆలేరు క్లస్టర్ గ్రామాల్లో సర్పంచుల ఎన్నికల కోసం అభ్యర్థుల నుంచి మూడురోజుల వరకు నామినేషన్లను తీసుకోనున్నారు, ఎంపీడీవో తరుణ్, ఎంపీఓ వెంకటేష్, రిటైర్డ్ ఎంపీడీవో కోటేశ్వర్, టీఓటి రాజశేఖర్ పాల్గొన్నారు.

## కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక

- పార్టీకి ద్రోహం చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి
- కాంగ్రెస్ ఓట్ల కోసమే మహిళలకు చీరలు
- కార్యకర్తలకు మాజీ మంత్రి. నిరంజన్ రెడ్డి దిశా నిర్దేశం



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక చేయడం జరుగుతుందని,పార్టీకి ద్రోహం చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి. నిరంజన్ రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం,దీక్షా దివాస్ ఏర్పాట్ల గూర్చి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడానికి ప్రయత్నం చేస్తుందని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో 42శాతం బి.సి లకు రిజర్వేషన్లు కల్పిస్తామని, ఆశలు కల్పించి బిసిలకు నమ్మకద్రోహం చేసిందన్నారు. ప్రజలకు కేసీఆర్ హయలో జరిగిన అభివృద్ధి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో విఫలమైన విషయాలను స్పష్టంగా వివరించాలని కోరారు.

## లంబాడీలకు అన్యాయం చేయొద్దు : మాజీ మంత్రి వీ. శ్రీనివాస్ గౌడ్



**పాలమూరు సూర్య న్యూస్:** లంబాడీలకు అన్యాయం చేయొద్దని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కుట్రలను ఐక్యంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం ముందు జరిగిన నిరసన ధర్నాలో ఆయన పాల్గొని మద్దతు ప్రకటించారు. కొంతమంది వ్యక్తుల స్వార్థ పూరిత వ్యవహారం వల్లనే ఆదివాసీ, గిరిజన బిడ్డలు వెనుకబాటుకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని లంబాబాడీలను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున లంబాడీల అభివృద్ధికి,వారి హక్కుల సాధన కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని, పోరాటం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఎస్టీ జాబితా నుండి తొలగించాలని లంబాడీల పై జరుగుతున్న కుట్రలను అన్నిరాజ కీయపార్టీ లు ముందుకు వచ్చి వ్యతిరేకించాలని, విద్య, ఉద్యోగాల్లో, రాజకీయ పదవుల్లో అవకాశాలివ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పతకాల అమలులో తమకు ప్రాధాన్య కల్పించాలని, ఆర్థిక, సామాజిక రంగాల్లో తగిన న్యాయం చేయాలని తమ సంఘం పోరాడుతుందని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్ అన్నారు. గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్త్యావత్ రమేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన నిరసన ధర్నాలో పలువురు మాట్లాడారు. తమ రాజకీయ పబ్బం గడుపు కోవడం కోసం లంబాడీల పై కుట్రలకు తెగ బడుతున్న మాజీ ఎంపీ సోయం బాబురావు, తెల్లం వెంకట్రావులను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లంబాడీల పై కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. లేదంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మా నాయక్, కరాటే రాజునాయక్,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ బంజారా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాన్ శ్రీను, రాష్ట్ర ఇంచార్జి రోహిత్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి కోట్యా నాయక్,గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాము నాయక్, యాదగిరి నాయక్,చందర్ నాయక్ పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆలయ గోశాల ఆవులకు గ్రసం అందజేత



**దేవరకద్ర సూర్యన్యూస్:** మండలపరిధిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన అప్పన గారి వీరేశం గౌడ్.వారి నాన్నగారి అప్పన్న గరి ఆంజనేయులు గౌడ్. జ్ఞాపకార్థంతో నేడు బుధవారం నాడు జిల్లా కేంద్రంలోని కాటన్ మిల్ శ్రీ వెంకటేశ్వర స్వామి.దేవలయంలో గోశాల ఆవులకు. దేవాలయం మేనేజర్ తోటపల్లి శ్రీకాంత్ చర్య. ఆధ్వర్యంలో. గ్రసా%శీ%న్ని అందజేశారు. అనంతరం దాతఅప్పన్నగారి వీరేశం గౌడ్ మాట్లాడుతూ నా సొంత ఖర్చులతోనా దేవాలయం గోశాల గ్రసాన్ని అందిస్తున్నానని నా వంతు సహాయంగా ఎప్పుడైనా ఎక్కడైనా చిన్న చిన్న సమాజ సేవలు చేస్తూ ముందుకు వెళుతున్నానని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో.అప్పన్నగారి. వీరేశం గౌడ్ .బస్వాపూర్ గ్రామస్తులు.ఆలయ సిబ్బందులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత : మాజీమంత్రి డా.లక్ష్మారెడ్డి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని మాజీమంత్రి,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పర్వతాపూర్ మైసమ్మ అమ్మవారి ఆలయ ఆవరణంలో నూతనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట ఉత్సవంలో, బీఆర్ఎస్ నాయకులు అభిమన్య రెడ్డితో కలిసి ఆయన మైసమ్మ అమ్మవారికి, నూతన ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి దైనందిన జీవితంలో ఒత్తిడికి గురికాకుండా ధార్మిక కార్యక్రమాలలో పాల్గొనాలని, సమాజానికి మేలు జరిగే విధంగా పూజలు, యజ్ఞయాగాలు వంటి ఆధ్యాత్మిక క్రతువులు నిర్వహించాలని,దీంతో మనధార్మిక అంశాలు మన ధర్మాన్ని సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు మార్గదర్శకంగా ఉంటుందని, సమాజంలో ప్రజలందరిలో సమతా భావాన్ని పెంపొందించవచ్చని, ఆధ్యాత్మిక చింతనతో సమాజంలో శాంతిని పెంపొందించవచ్చని ఆయన అన్నారు. అక్కడినుండి పోమాలలో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కొత్తకుంట తండా, మెట్టుగడ్డ తాండలలో వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, ధర్పల్లిలో నరసింహారెడ్డి భౌతిక కాయానికి ఆయన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నూతన ధ్వజస్తంభ దాత కట్ట సంతోష్ కుమార్, ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య,మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మాడెమోని నర్సింలు, మాజీ ఎంపీపీలు అనంతయ్య, శ్రీనయ్య, మాజీ వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచులు గోపాల్ గౌడ్, కృష్ణయ్య గౌడ్,రాజు, సిద్ధోటం నరసింహులు, ఆలయ మాజీ చైర్మన్లు కృష్ణయ్య, గోపాల్, నాయకులు నాగిరెడ్డి, ప్రతాప్, తాహేర్, వెంకటేష్ గుప్తా, మెండే అంజయ్య, శ్రీను, సంజీవరెడ్డి, బక్క బాలయ్య, సుభాన్ చారి, రంజిత్, రాజు, తిరుపతయ్య, రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు, మధ్యాహ్న భోజనానికి సిలిండర్ స్టౌను అందజేసిన ఉపాధ్యాయులు



**కొత్తకోట రూరల్ సూర్య:** జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, ప్రభుత్వం శాంక్షన్ చేసిన, గ్యాస్ సిలిండర్ స్టౌను పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి చేతుల వీ ం ద ం గ ా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుల మాట్లాడుతూ ఇకనుంచి మిరాస్ పల్లి ఉన్నత పాఠశాలలో శుచి, రుచీ కరమైన నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ప్రభుత్వం ఓ గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, దీనిని మనమంతా సద్వినియోగం చేసుకోవాలని వంట కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాస్ రెడ్డితో పాటు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీంపల్లి బాలరాజు, విష్ణువర్ధన్ బుచ్చా చారి, సురేష్ రాజా రెడ్డి, శ్వేతా వంట కార్మికులు మొగులమ్మా బాలమ్మ పాల్గొనడం జరిగింది.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757